ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

శనివారం, మార్చి 23, 2013

13 వ శా. స. XII సమావేశం, వాల్యూం -- II నంబరు -- 2

శక సంవత్సరం – 1935, చైత్రం –2

SATURDAY, THE 23rd MARCH, 2013

13 L.A. XII SESSION, VOL— II No. - 2

2 - Chaitra, 1935 - S.E.

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
ఉప సభాపతి	:	శ్రీ మల్లు భట్టి విక్రమార్క
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. కిష్టా రెడ్డి శ్రీ జి. వెంకట శేషు శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారాం
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.గిరిజాసుందరి శ్రీ కె. సత్యనారాయణ రావు శ్రీ జి. వెంకటకృష్ణ శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీమతి వై. వెంకట రమణమ్మ
సహాయ కార్యదర్శులు	:	శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల శ్రీ జె. రామలింగేశ్వర రావు శ్రీ హెచ్. ఎ. షఫీ శ్రీ ఎం. విజయ రాజు శ్రీ వి. రమేష్ కుమార్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సూరజ్ బహదూర్ శ్రీ కె. రాజ్ కుమార్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీ ఎస్. రామ నరసింహం శ్రీమతి టి. సత్యవేద కుమారి శ్రీమతి ఎ. చంద్రభాగ
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ బి.ప్రభాకర్ రావు

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(13వ శాసన సభ)

(12వ సమావేశం : ఎనిమిదవ రోజు)

శనివారం, మార్చి 23, 2013

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి
2. సభా కార్యక్రమం
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం–1)
4. హోం మంత్రి వివరణ
   సడక్ బంద్ కార్యక్రమం సందర్భంగా **21-03-2013** నాడు జరిగిన సంఘటనల గురించి

ఉ.9.00

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

శనివారం, మార్చి 23, 2013

***

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

*****

("విద్యుత్ సర్‌చార్జీలు తగ్గించాలి" అని ముద్రించి ఉన్న టీ షర్టులను ధరించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

("ప్రభుత్వానికి విద్యుత్ కోతల ఆరాటం, ప్రజలకు మోయలేని చార్జీల భారం", "కిరణ్ బాబు సోకులు, కరెంట్ బిల్లులు పట్టుకుంటే షాకులు" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి, జోగి రామన్న చేతులకు సంకెళ్లు తగిలించుకొని, డా.టి.రాజయ్య తదితరులు చేతులను తాడుతో కట్టుకొని పోడియం వద్ద ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

MR.SPEAKER: Please do not do that. Please do not do that. Advise your Members. I am appealing to you all, please do not display such things. I will not permit that. దయచేసి సహకరించండి. విద్యుత్‌పై చర్చ జరగాలి.

(అంతరాయం)

Please advise your Members not to display that. That is not proper. దయచేసి సభ నడవడానికి సహకరించండి.

(INTERRUPTIONS)

I have received the Adjournments Motions.

Adjournment Motion given notice of by Sri M.Narsimhulu garu and others regarding the need to discuss power cut and its impact on industries and drinking water, is disallowed.

Adjournment Motion given notice of by Sri T.Harish Rao garu and others regarding the need to discuss the alleged illegal arrest of MLAs and other T.R.S., leaders in connection with 'Sadak Bandh' organized on 21st March, 2013 for separate Telangana State, is disallowed.

(INTERRUPTIONS)

దయచేసి గౌరవసభ్యులు సభ సజావుగా జరగడానికి సహకరించండి. ఇటువంటివి సభలో ప్రదర్శించకూడదు. I appeal to the Members please do not display such items in the House. I request you to go back to your seats.

("చీకటి రాజ్యం, విద్యుత్ కోతలను ఎత్తివేయాలి, సర్‌చార్జీలను వెంటనే తగ్గించాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని సిపిఐ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు)

(INTERRUPTIONS)

The House is adjourned to meet again at 10.00 a.m.

(The House then adjourned at 9.04 a.m.)

ఉ.10.00

(విరామానంతరం సభ ఉదయం 10.05 గంటలకు మరలా సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

(సభ ప్రారంభం కాగానే తెలుగుదేశం, టిఆర్ఎస్, వైఎస్ఆర్సి పార్టీల సభ్యులు ప్లకార్డులు పట్టుకుని స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం–1)

MR.SPEAKER: All the questions are deemed to have been answered. Except the LAQ No.40 (6037) which has been postponed at the Request of the member

(స్పీకర్ పోడియం వద్ద టిడిపి సభ్యులు "విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి", "మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అమలు చేయాలి", "రైతులకు నిరంతరం కరెంటు ఇవ్వాలి" అని నినాదాలు చేయసాగారు)

Minister for Legislative Affairs...

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులను మరొక్కసారి కోరుతున్నాను. ఈ సభ ఉన్నది సమస్యలను చర్చించడానికి అనే విషయం అందరూ గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా వారు లేవనెత్తిన అంశం విద్యుత్కు సంబంధించినది. తరువాత టిఆర్ఎస్ పార్టీ సోదరులు లేవనెత్తిన అంశంపై హోం మినిస్టర్ గారు స్టేట్మెంటుతో సిద్ధంగా ఉన్నారు. అధ్యక్షా, మీరు ఈరోజు ఇచ్చిన అజెండాలో చూస్తే షార్ట్ నోటీసులో విద్యుత్ అంశంపై చర్చించడానికి మీరు అనుమతివ్వడం జరిగింది. మేము ఈరోజు విద్యుత్ విషయంలో చర్చించడానికి, వారు లేవనెత్తే ప్రతీ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ముందుకు వస్తున్న తరుణంలో సభను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని వారిని అడుగుతున్నాను.

(టిడిపి సభ్యుల నినాదాల కొనసాగింపు)

మేము నిన్న కూడా చెప్పాం, ఈరోజు కూడా చెబుతున్నాం. సభాపతి గారి నిర్ణయం మేరకు ప్రతిపక్షానికి చెందిన సభ్యులు ఛైర్కు సహకరించాల్సిన అవసరం ఉంటుంది. ప్రతిపక్ష సభ్యులు వారి పాత్రను విస్మరించి స్పీకర్ గారిని సభ నడవనీయకుండా చేస్తున్నారు. రాజకీయ ఉద్దేశంతో ఈరోజు ప్రధానమైన విషయాలను చర్చకు రానీయకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చకు సిద్ధంగా ఉందని చెప్పినప్పటికీ ఈ విధంగా సభను అడ్డుకోవడం సరికాదు. విద్యుత్ విషయం అజెండాలో ఉంది కాబట్టి అజెండాను దృష్టిలో పెట్టుకుని సమయం కేటాయిస్తే డెలిగేటెడ్ పవర్లో పొన్నాల లక్ష్మయ్య గారు స్టేట్మెంటు పట్టుకుని రెడీగా ఉన్నారు. టిఆర్ఎస్ పార్టీ సభ్యులు లేవనెత్తిన అంశంపై హోం మినిస్టర్ గారు కూడా స్టేట్మెంటుతో రెడీగా ఉన్నారు. మీరు సమయం ఇస్తున్నా వారు ఉపయోగించుకోకుండా ఈ విధంగా చేస్తే ఎలా? ఈరోజు రాజకీయ ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేయవద్దని చెప్పండి. ప్రజలకు సంబంధించిన ప్రధానమైన సమస్యలను పరిష్కారం చేయడానికి, వారు ఏ అంశాలపై చర్చించాలన్నా మేము రెడీగా ఉన్నాం. ఇప్పటికైనా వారు దయచేసి సభను సజావుగా నడవడానికి స్పీకర్ గారికి సహకరించమని నేను కోరుతున్నాను.

("పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి" అని టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)
("జై తెలంగాణా", "అరెస్టు చేసిన శాసన సభ్యులను విడుదల చేయాలి" అని టిఆర్ఎస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

MR. SPEAKER: I appeal to the Members to please go back to your seats. I request the Floor Leaders to come into my Chambers for a meeting.

House is adjourned for half an hour.

(The House then adjourned at 10.09 am)

ఉ.11.20

(విరామనంతరం సభ తిరిగి ఉ. గం 11.25 లకు సమావేశమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

(సభ ప్రారంభమైన వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'పెంచిన విద్యుత్ ఛార్జీలను.. తగ్గించాలి.. ఇచ్చిన మాటను.. నిలబెట్టుకోవాలి.. అంటూ నినాదాలను చేస్తూ గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరుకున్నారు)

MR. DEPUTY SPEAKER: Please resume your seats. You please resume your seats. Please go back to your seats.

శ్రీ డి.శ్రీధర్‌బాబు : అధ్యక్షా, గౌరవ సభాపతి గారు ఆల్ పార్టీ మీటింగ్‌ని నిర్వహించి, ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులతో చర్చించి, మీరు నిర్దేశించిన ప్రకారం హౌస్ నడిచే కార్యక్రమంలో భాగస్వాములైన తర్వాత మరలా ఇదేమిటి? First let them go back to their seats. Whatever you say we are ready to hear. You ask them to go back to their seats. Let the House go on. విద్యుత్ పరంగా వారు లేవనెత్తిన ప్రతి అంశం పైన సమాధానం చెబుతామని చెప్పాము.

(ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితికి సంబంధించిన సభ్యులు 'అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరు' అనే పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ గౌరవ సభాపతి పోడియం వద్ధకు చేరుకున్నారు)

టీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మిత్రులకు కూడా చెబుతున్నాను. హోమ్ మినిస్టర్ గారు స్టేట్‌మెంట్‌తో సిద్ధంగా ఉన్నారు. దయచేసి వారిని వారి సిట్లలో కూర్చోమనండి.

(ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితికి సంబంధించిన సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ధ నుండి బయలు దేరి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులను కుడా కోరుతున్నాము.

(నినాదాలు కొనసాగాయి)

విద్యుత్ ఛార్జీల పైన గానీ, విద్యుత్ పైన గానీ పూర్తి స్థాయిలో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామంటే కూడా ఈ విధంగా చేస్తే ఎట్లా సార్?

(నినాదాలు కొనసాగాయి)

లోపల ఒక మాట బయట ఒక మాట ఎట్లాగండీ?

MR. DEPUTY SPEAKER: Please resume your seats. Please go back to your seats. The Government is ready to take up the issue. We have already listed

that topic on the agenda. The Government is going to take up the issue. Please resume your seats. Please go back to your seats.

(నినాదాలు కొనసాగాయి)

శ్రీ డి.శ్రీధర్‌బాబు : అధ్యక్షా, నేను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మిత్రులను కోరుతున్నాను. షార్ట్ డిస్కషన్ అజెండాలో ఉంది. హోమ్ మినిష్టర్ గారి స్టేట్‌మెంట్ పూర్తయిన తర్వాత షార్ట్ డిస్కషన్ తీసుకునేందుకు, మీరు అనుమతిస్తే వెంటనే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. రాజకీయంగా కావాలనే ఈ విధంగా చేయడం జరుగుతోంది. సభను అడ్డుకుంటే రాజకీయంగా మేలు జరుగుతుందనే ఉద్దేశంతో చేస్తున్నారు. మీరు ఏమి చెప్పదల్చుకున్నారో చర్చల్లో పాల్గొని చెప్పండి. ప్రతి దానికి సమాధానం చెబుతాము. మీటింగ్‌లో ఒప్పుకున్నది ఒకటి, సభలో మాట్లాడింది మరొకటి అక్కడ మేము కూడా వారిని కోరడం జరిగింది. షార్ట్ డిస్కషన్ ఈ రోజు అజెండాలో లిస్ట్ కావడం జరిగింది. హోమ్ మినిష్టర్ గారి స్టేట్‌మెంట్ తర్వాత, షార్ట్ డిస్కషన్‌లో వారు లేవనెత్తిన ప్రతి అంశం మీద మాట్లాడదాం. We are ready for discussion.

(నినాదాలు కొనసాగింపు)

MR.DEPUTY SPEAKER: Please go back to your seats. Please resume your seats. ప్రభుత్వం ముందుకు వచ్చింది. షార్ట్ డిస్కషన్‌లో ఈ సబ్జెక్ట్ తీసుకుందాం. చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. I request the Hon'ble Members to resume their seats. The Government is ready to take up that issue for discussion. Already that topic is listed on the agenda. షార్ట్ డిస్కషన్‌లో తీసుకున్న అంశం పైన చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి మీరు కూర్చుంటే మీరు అనుకునే అంశం మీద చర్చించడానికి అవకాశం ఉంది. నిజంగా మీకు విద్యుచ్ఛక్తి అంశం మీద చర్చించాలనే ఆలోచన ఉంటే దయచేసి కూర్చోండి. చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(నినాదాలు కొనసాగింపు)

మీరు అడిగే అంశం పైన చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందండీ. షార్ట్ డిస్కషన్‌లో తీసుకుందాం.

ఉ. 11.30

(వై.ఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులచే పోడియం దగ్గర "పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి" అని నినాదాల కొనసాగించారు)

(టి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం దగ్గర నలబడి "జై తెలంగాణ" " జై జై తెలంగాణ" అనే నినాదాల కొనసాగింపు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు లేవనెత్తిన అంశం లఘు చర్చలో చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. దయచేసి మీరు కూర్చుంటే మీరు అనుకున్న సబ్జెక్టుపైన చర్చను చేపట్టవచ్చును.

(వై.ఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం దగ్గర నిలబడి "పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి" అని నినాదాల కొనసాగించారు)

ప్రభుత్వం మీరు అడిగిన అంశం గురించి చర్చకు ఒప్పుకోకపోతే, విద్యుత్ గురించి లఘు చర్చకి ఒప్పుకోకపోతే మీరు వచ్చి అడిగినా అర్థం ఉన్నది. Please co-operate to run the House. Yes, Chief Wip Garu.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి (భూపాలపల్లి)ః అధ్యక్షా, ఈ రోజు స్పీకర్ గారు సభ సజావుగా నడవడానికి అన్ని శాసనసభ పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. అన్ని పార్టీల సభ్యులు కూడా ఉన్నారు. ప్రభుత్వం విద్యుత్ గురించి చర్చించడానికి సిద్ధంగా ఉన్నదని స్పీకర్‌గారు శాసనసభ పక్ష నాయకులతో చెప్పినప్పటికీ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం చెప్పే సమాధానం వినడానికి కూడా ప్రతిపక్షాలు ప్రయత్నం చేయకుండా కేవలం రాజకీయ దురుద్దేశంతో సభను అడ్డుకుంటున్నారు. ముందుగా పోడియం దగ్గర ఉన్నవారు వారి వారి స్థానాలలో కూర్చుంటే ప్రభుత్వం ఏ అంశం పైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉన్నది.

(వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ఃదయచేసి నేను చెప్పేది ముందు వినండి.

(నినాదాల కొనసాగింపు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ఃవిద్యుత్ గురించి చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. Please co-operate. Please co-operate. ఇప్పటికే గౌరవ సభాపతి గారి ఛేంబర్‌లో అన్ని ప్రతిపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్లు సమావేశమై తీసుకున్న నిర్ణయం ఏమిటంటే ముందుగా సడక్ బంద్ సందర్భంగా అరెస్ట్ అయిన గౌరవ శాసనసభ్యులకు సంబంధించిన స్టేట్‌మెంటును హోం మినిష్టర్ గారు ఇవ్వాలని, తర్వాత విద్యుత్‌పైన చర్చించాలనే నిబంధనలకు అన్ని పార్టీలకు చెందిన శాసనసభాపక్ష నాయకులు ఒప్పుకొని వచ్చి మళ్లీ సభ మొదలు కాగానే సభ సజావుగా జరగకుండా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు కాబట్టి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. Yes, Rangareddy Garu.

(నినాదాల కొనసాగింపు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులకు నా విన్నపం ఏమిటంటే ముందుగా సభలో సడక్ బంద్ సందర్భంగా జరిగిన అరెస్టుల గురించి హోం మినిష్టర్ గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత విద్యుత్ గురించి చర్చ టేకప్ చేద్దామని శాసనసభా పక్ష నాయకుల సమావేశంలో నిర్ణయించాం. అందువల్ల వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే ఇప్పటికే సభా సమయం వృధా అయింది, విద్యుత్ సమస్య గురించి తప్పనిసరిగా చర్చించాలి కాబట్టి హోం మినిష్టర్ గారి స్టేట్‌మెంట్ తర్వాత వెంటనే విద్యుత్ గురించి చర్చించుకుంటే బాగుంటుంది కాబట్టి ప్రతిపక్ష సభ్యులు సభా సమయం వృథా కాకుండా సహకరించాలని నేను కోరుతున్నాను.

(నినాదాల కొనసాగింపు)

MR.DY.SPEAKER: Yes, Harish Rao Garu.

శ్రీ టి. హరీశ్ రావు (సిద్ధిపేట)ః అధ్యక్షా, మా పార్టీ శాసనసభాపక్ష నేత శ్రీ ఈటెల రాజేందర్ గారితోబాటు ప్రొ.కోదండరాం గారిని కూడా ఈ ప్రభుత్వం జైల్లో పెట్టింది కాబట్టి సహచర శాసనసభ్యులకు నేను చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే ఒక శాసనసభాపక్ష నాయకుడిని ఈ ప్రభుత్వం జైల్లో పెట్టింది కాబట్టి ప్రతిపక్ష సభ్యులుగా మీరు కూడా సహకరించండి. ముందుగా హోం మినిష్టర్ గారి స్టేట్‌మెంట్ తర్వాత విద్యుత్ సమస్యపైన చర్చించడానికి మేం కూడా సిద్ధంగా ఉన్నాం. విద్యుత్ సమస్య కూడా చాలా ప్రధానమైన సమస్య. విద్యుత్ సమస్య గురించి మా టి.ఆర్.ఎస్ పార్టీ కూడా సభ వెలుపల పోరాడుతున్నది. ఈ ప్రభుత్వం మా పార్టీ సభ్యుల మీద అక్రమంగా కేసులు పెట్టి జైల్లో పెట్టింది కాబట్టి ముందుగా హోం మినిష్టర్ గారు స్టేట్‌మెంటు ఇవ్వడానికి సహకరించండి. స్టేట్‌మెంటు పూర్తి అయిన తర్వాత విద్యుత్ సమస్య గురించి చర్చిద్దాం. దయచేసి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం దగ్గరి నుంచి వారి వారి స్థానాలకు వెళ్లాలని మీ ద్వారా కోరుతున్నాను. రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సభ జరుగుతున్నప్పుడు మా పార్టీకి చెందిన శాసనసభా పక్ష నాయకుడిని జైల్లో పెట్టడం మొదటిసారి జరిగింది కాబట్టి తప్పనిసరిగా ఈ అంశంపైన ముందుగా చర్చించాల్సిన అవసరమున్నది కనుక దయచేసి అందరు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

(వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నుంచి వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ మండవ వెంకటేశ్వరరావు ః అధ్యక్షా, అధ్యక్షా, ...

MR.DY.SPEAKER: Mandava Venkateshwara Rao Garu please sit down. I will give you mike. Please sit down. I have something to say to the House. Please sit down.

MR.DY.SPEAKER: Yes, Sridhar Babu Garu.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, సడక్ బంద్ సందర్భంగా జరిగిన అరెస్టులకు సంబంధించి హోం మినిష్టర్ గారు స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత విద్యుత్ సమస్య గురించి చర్చించుకుందాం.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Deputy Speaker, Sir, you are mentioning the decision which has been taken in the Floor Leaders' Meeting held just now. In that Meeting I have already raised about the incident which has happened yesterday near Vikarabad. In a village by name Mominpet near Vikarabad a mosque was attacked and stones were pelted. Later on when the Muslim youth including the passersby went to control the situation they were also beaten up. The people who were praying in the mosque were also beaten up. The Police instead of controlling the situation beaten up the Muslim youth who were praying there and arrested the elderly Muslim people also. There were elderly people aged about 70-80 years old and they were also arrested by the Police.

ఉ. 11.40

The people who are praying in the Mosque were beaten up and instead of the Police coming up for their rescue; the Police themselves have beaten them and later arrested them. There are elderly people in them, aged about 70 - 80 years. The police have also arrested 50 Muslim youth.

And again in Ananthapur District, a two year case was brought up and fifty Muslim youth were booked over there. They also got arrested. Sir, nearly 100 Muslim youth were arrested over there. What I would like to request the Government through you is this. Anyhow, the Hon'ble Minister is going to give a statement now. My request is that she may kindly include in her statement about the incident which happened in Ananthapur and also about the details on the yesterday's incident.

Through you, I would like to demand that if this Government is secular and really concerned and really bothers about the Muslim youth, it should immediately release the innocent and elderly persons who were praying in the Mosque at the time of arrest. I hope that the Government may come with a statement detailing and clarifying these two points.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: గౌరవ సభాపతి గారి చాంబర్‌లో సభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లు ఒప్పుకున్న దానిప్రకారం హోం మినిస్టర్ గారు సభలో ఉన్నటువంటి సభ్యులపైన జరిగినటువంటి అరెస్ట్‌లపైన, అట్లాగే ముస్లిం యూత్ పైన జరిగిన అరెస్ట్‌ల మీద సభలో స్టేట్‌మెంట్ చేస్తారు.

శ్రీ కె.కన్నబాబు: సార్, ఒక నిమిషం సార్.....

MR.DEPUTY SPEAKER: Kanna Babu garu, please sit down. హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ చేస్తారు. దయచేసి మీరు కూర్చోండి. హోం మినిస్టర్ గారు మీరు స్టేట్‌మెంట్ చేయండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సార్, స్టేట్‌మెంట్ తరువాత కరెంటు విషయమై కూడా సభలో చర్చించాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: తప్పనిసరిగా అరెస్ట్‌లపైన హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ చేసిన తరువాత విద్యుత్‌పైన కూడా సభలో చర్చించడానికి గాను గౌరవ సభాపతి గారి చాంబర్‌లో అందరూ అంగీకరించారు. కాబట్టి విద్యుత్ అంశాన్ని కూడా సభలో ఈరోజే చర్చిద్దాం. హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇవ్వండి.

శ్రీమతి పి. సబిత (హోం శాఖా మంత్రి): అధ్యక్షా, సడక్ బంద్ కార్యక్రమం పైన స్టేట్‌మెంట్‌ను సభలో ఉంచడమైంది. కానీ, యంఐయం పార్టీ శాసనభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు మెన్షన్ చేసిన ఇష్యూ గురించి, సడక్ బంద్‌పైన నేను ఇచ్చే స్టేట్‌మెంట్ అనంతరం సభకు వివరించడం జరుగుతుంది.

హోం మంత్రి వివరణ

సడక్ బంద్ కార్యక్రమం సందర్భంగా 21-03-2013 నాడు జరిగిన సంఘటనల గురించి

అధ్యక్షా,

"తెలంగాణా JAC చైర్మన్ కోదండరాం గారు మరియు ఇతర నాయకులు జాతీయ రహదారి-44 పై సడక్ బంద్ కార్యక్రమాన్ని 24-02-2013న చేయబోతున్నామని ముందుగా ప్రకటించడం జరిగింది. వివిధ కారణాల వల్ల సడక్‌బంద్ కార్యక్రమాన్ని ముందుగా ప్రకటించినట్లుగా కాకుండా 21-03-2013న నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించడం జరిగింది. జాతీయ రహదారి -44లో శంషాబాద్ నుండి కర్నూలు జిల్లా

సరిహద్దుల వరకు దాదాపు 180 కిలోమీటర్ల పొడవునా రాకపోకలను పూర్తిగా అడ్డుకునే కార్యక్రమాన్ని 24 గంటల పాటు నిర్వహించబోతున్నట్లు తెలంగాణా JAC తన నిర్ణయాన్ని ప్రకటించింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారిపై 11 ప్రాంతాల్లో అనగా శంషాబాద్, తిమ్మాపూర్, షాద్‌నగర్, బాలానగర్, జడ్చర్ల, భూత్పూరు, అడ్డాకల్, కొత్తకోట, పెబ్బేరు, ఎర్రవల్లి క్రాస్‌రోడ్, ఆలంపూర్ క్రాస్‌రోడ్ల వద్ద సడక్‌బంద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలంగాణా JAC నాయకులు ప్రకటించారు. తదుపరి ఈ 11 ప్రాంతాలను 6 ప్రాంతాలుగా కుదించి 24 గంటల కార్యక్రమాన్ని, 12 గంటలకు కుదించినట్లు ప్రకటించడం జరిగింది.

ఈ విషయం తెలుసుకున్న అధికారులు ఈ కార్యక్రమాన్ని చట్టప్రకారం నిర్వహించవచ్చా, లేదా అనే అంశాన్ని కూలంకషంగా పరిశీలించడం జరిగింది. ఇటువంటి సంఘటనల నేపధ్యంలో గతంలో సుప్రీంకోర్టు, కేరళ హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులు ఇచ్చిన తీర్పుల్లో పౌరుల ప్రాధమిక హక్కులకు భంగం కలిగించే ఇటువంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, చట్ట విరుద్ధమని ప్రకటించడం జరిగింది. దేశంలో ఎక్కడా కూడా ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో మహబూబ్‌నగర్, సైబరాబాద్ పోలీసులు ఈ కార్యక్రమానికి అనుమతి లేదని ప్రజలందరికీ వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేయడం జరిగింది. ఇదే విషయాన్ని ఈ కార్యక్రమ నిర్వాహకులకు వివిధ సందర్భాలలో తెలియజేయడం జరిగింది.

పోలీసు అధికారులు నేషనల్ హైవే ప్రక్కనున్న అనేక గ్రామలలో 'సడక్ బంద్' కు పర్మిషన్ లేదని, అది చట్ట ప్రకారం నేరమని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చేపట్టవద్దని పోలీసులు సూచించినప్పటికీ ఈ కార్యక్రమ నిర్వాహకులు తమ పిలుపు మేరకు 21-03-2013 నాడు సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

శాంతి భద్రతలను కాపాడి, ప్రజల యొక్క ప్రాధమిక హక్కులను పరిరక్షించే విధులలో భాగంగా మహబూబ్‌నగర్, సైబరాబాద్ పోలీసులు సరిపడ సిబ్బందిని నియమించి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. సెక్షన్ 30, ఇండియన్ పోలీసు యాక్ట్, సెక్షన్ 144, క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లను అమలు చేస్తూ తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సడక్ బంద్‌లో భాగంగా జాతీయ రహదారిపై వాహనదారులను అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన 17 మంది గౌరవ శాసనసభ్యులు, 5 మంది గౌరవ శాసనమండలి సభ్యులు, 1400 మంది ఇతర ఆందోళనకారులను ముందు జాగ్రత్తగా అరెస్టు చేసి సాయంత్రం వరకు వీరందరిని వదిలిపెట్టడం జరిగింది.

అయితే, దురదృష్టవశాత్తు ఈ కార్యక్రమంలో భాగంగా కొన్ని అవాంఛనీయ సంఘటనలు, ముఖ్యంగా ఆర్‌టిసి బస్‌లు, లారీలు, ట్రక్కులపై రాళ్లురువ్వడం జరిగింది. ఈ అవాంఛనీయ సంఘటనల విషయంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో 9 కేసులు, సైబరాబాద్ పరిధిలో ఒక కేసు నమోదు చేయడం జరిగింది. ఆలంపూర్ క్రాస్ రోడ్డులో జరిగిన అవాంఛనీయ సంఘటనకు సంబంధించి ఒక కేసులో ఇద్దరు గౌరవ శాసనసభ్యులతో పాటు 8 మందిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టడం జరిగింది. ఇక్కడే జరిగిన మరొక సంఘటనలో IPC సెక్షన్లు బెయిలబుల్ కావడంతో, వారికి పోలీసు స్టేషన్‌లోనే బెయిల్ ఇవ్వడం జరిగింది.

పోలీసులు ఎంతో సంయమనం పాటించి, వీలైనంతవరకు ఎలాంటి బలప్రయోగం లేకుండా 180 కిలోమీటర్ల పొడవునా శాంతి భద్రతలను పరిరక్షించడం జరిగింది. జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను స్థంభింపచేయడం నేరమైనప్పటికీ, పోలీసులు ఈ సందర్భంగా అరెస్టు చేసిన 1422 మందిపై ఎలాంటి క్రిమినలు కేసులు పెట్టకుండా వారందరినీ సాయంత్రం వరకు విడిచి పెట్టడం జరిగింది. కేవలం అవాంఛనీయ ఘటనలు జరిగిన సందర్భంలోనే, క్రిమినల్ కేసులు రిజిస్టరు చేసి చర్యలు తీసుకోవడం జరిగింది. పోలీసు వారు అరెస్టు చేసిన సందర్భంలో గౌరవ శాసనసభ్యుల పట్ల తగిన మర్యాదలను అందించి, వారి సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధ తీసుకోవడం జరిగింది. గౌరవ శాసనసభ్యుల అరెస్టు విషయం, శాసనసభ కార్యదర్శికి వెంటనే తెలియపర్చడం జరిగింది".

అలాగే యంఐయం పార్టీ శాసనసభ్యులు గౌరవ శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు సభలో మెన్షన్ చేసిన ఇష్యూ గురించి వివరిస్తున్నాను. నిన్న రాత్రి 11-12 గంటల మధ్యలో రంగారెడ్డి జిల్లా మెమిన్‌పేట్ గ్రామంలో సంఘటన జరిగింది. దానికి సంబంధించిన వివరణను ఇస్తున్నాను.

మెమిన్‌పేట్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ మరియు మసీదు ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. నిన్న రాత్రి గం. 9.30 - 10.00 గంటల మధ్య ప్రాంతంలో ముస్లింలు ప్రార్థనకు గాను మసీదుకు వెళ్లినప్పుడు, హనుమాన్ గుడి దగ్గర ఎక్కువ శబ్ధంతో మైక్ సౌండ్ వస్తోందని దానివల్ల ప్రార్థనకు ఇబ్బంది కల్గుతోందనే ఉద్దేశంతో ముస్లీంలందరూ గుడి వద్దకు వెళ్లి మైక్ సౌండ్ తగ్గించమని కోరారు. అయితే వీరు పాదరక్షలతో అంటే చెప్పులతో హనుమాన్ గుడిలోకి ప్రవేశించడం వల్ల ఇరువర్గాల మధ్య కాస్త ఘర్షణ జరిగి, రాళ్లు రువ్వుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం జరిగింది. పరిస్థితి సత్వరమే అదుపులోకి వచ్చింది. దానికి సంబంధించి ఇరువర్గాలకు సంబంధించిన వారిపైన కూడా కేసులు నమోదు చేయడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు మెన్షన్ చేసినట్టుగా వయసుపైబడిన వారిపైన కేసులు నమోదు చేసి ఉండినట్లైతే, తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

(సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు)

MR.DEPUTY SPEAKER: It's Good. Only clarification Harish Rao garu.

శ్రీ టి.హరీష్ రావు : స్పీకర్ సార్, హోం మినిస్టర్ గారిని నేను ఒక మాట అడుగుతున్నాను. హోం మినిస్టర్ గారు సమాధానమైతే చదివారు గానీ, ఒకసారి గుండెమీద చెయ్యి వేసుకొని, స్వర్గీయ ఇంద్రారెడ్డి గారిని గుర్తుచేసుకొని తాను చదివిన దాంట్లో వాస్తవం ఉందేమో చెప్పమనండి. లేకుంటే హోం మంత్రి గారికి వారు చదివిన స్టేట్‌మెంట్ తన మనస్సాక్షైనా అంగీకరిస్తుందేమో ఒకసారి చెప్పమనండి. హోం మినిస్టర్ గారు సభను, సభ్యులను ప్రక్కదోవ పట్టించే విధంగా మరీ ఇంతగా మాట్లాడతారని నేను అనుకోలేదు. ఈ సభలో ఉండేటటువంటి ఒక విపక్ష సభా నాయకుడికి ఇంత అన్యాయం జరుగుతూ ఉంటే కనీసం కొంతైనా వాస్తవాలు హోం మంత్రి గారు మాట్లాడుతారేమోనని అనుకున్నాను గానీ ఈరోజు హోం మంత్రి గారు పూర్తిగా ఈ సభను ప్రక్కదోవ పట్టించే విధంగా వారు సభకు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. వాస్తవానికి ఏం జరిగింది? ఈరోజున మేం ఎందుకోసం సడక్‌బంద్ చేశాం, మాకేమైనా వేరే ఉద్దేశం ఉందా? ఈ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రజలకిచ్చినటువంటి మాటను నిలబెట్టుకోమని ఈ ప్రభుత్వానికి గుర్తుచేయడం కోసం, ఇవాళ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఒక హక్కు ఇచ్చింది. నిరశన తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పింది కనుకనే మేం ఈరోజున ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి నిరశన తెలియజేసేటటువంటి ప్రయత్నాన్ని చేశాం. కానీ, హోం మంత్రి గారిని ఈరోజున నేను సూటిగా ఒక మాట అడగదలచాను. వాస్తవానికి

శ్రీ ఈటెల రాజేందర్ గారు, శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, శ్రీ కోదండరాం గారు, శ్రీ శ్రీనివాసరెడ్డి గారు, శ్రీ జితేందర్ రెడ్డి గారు సంఘటన జరిగినప్పుడు ఏదైతే హోం మంత్రి గారు చెప్పారో, ఆ సంఘటన జరిగినప్పటికే వాళ్లు అరెస్ట్ అయి, పోలీస్ కస్టడీలో ఉండడం జరిగింది. అక్కడ కొంతమంది ఉద్యమకారులు ఒక బస్‌పైన రాళ్లు రువ్విన సందర్భంలో రాజేందర్ గారు గానీ ఇంతకుముందు చెప్పినటువంటి నాయకులు ఎవరూ సంఘటన జరిగినటువంటి స్థలంలో లేరు. వాళ్లు అప్పటికే అరెస్ట్ అయి పోలీస్ కస్టడీలో ఉన్నారు.

శ్రీ కె. మధుసూదన్: అధ్యక్షా.....

శ్రీ టి.హరీష్ రావు: వాళ్లకు మైక్ ఇవ్వండి సార్, వాళ్లు మాట్లాడాలనుకుంటున్నారు. ఆ తరువాతనే నేను మాట్లాడతాను.

MR.DEPUTY SPEAKER: Please don't do running commentary Madhusudhan garu? Harish Rao garu please address the Chair. Harish Rao garu, please carry on.

శ్రీ కె.మధుసూదన్: అధ్యక్షా.....

శ్రీ టి.హరీష్ రావు: మధుసూదన్ గారు మీరు మాట్లాడండి. నేనేమి వద్దని అనడం లేదు. అరుపులెందుకు? నీవు మాట్లాడాతనంటే నాకేమి అభ్యంతరం లేదు. సభను మీరు ఆర్డర్‌లో పెట్టాలి సార్.

MR.DEPUTY SPEAKER: No, it is in order, please carry on.

శ్రీ టి.హరీష్ రావు: (ట్రెజరీ బెంచ్ వైపు ఉన్నటువంటి సభ్యులు శ్రీ కె.మధుసూదన్‌ను ఉద్దేశించి) ఎప్పుడూ నీవు అక్కడే కూర్చోవు. ఎప్పుడో ఒకరోజు ఇక్కడికి వస్తావు. రేపొద్దున నీకు కూడా అదే జరిగినప్పుడు అప్పుడు పరిస్థితి అర్థమవుతుంది.

ఉ.11.50

ఏదైతే హోం మంత్రిగారు చెప్పారో ఆ సంఘటన జరిగినప్పటికే వాళ్లు అరెస్ట్ అయ్యి పోలీసు కస్టడిలో ఉండడం జరిగింది. అక్కడొక ఉద్యమ కారుడు "బస్సుపై రాయి విసిరిన " దానికి రాజేందర్ గారు గానీ ఇప్పుడు అరెస్ట్ అయిన ఏ నాయకులూ సంఘటన జరిగినటువంటి స్థలంలో లేరు, వారు అప్పటికే అరెస్ట్ అయ్యి పోలీసు కష్టడిలో ఉన్నారు.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

వారు మాట్లాడు తామంటున్నారు, వారికి మైకు ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : Address me please. Carry on... హరీష్ రావు గారు.

శ్రీ టి.హరీష్ రావు : మీరు మైకు తీసుని మాట్లాడండి భాయ్ నేనొద్దనట్లేదు. అరవడమెందుకయ్యా మీరు మాట్లాడుతామంటే నాకేమి అభ్యంతరం లేదు. I will wait.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : హరీష్‌రావు గారు please carry on .

శ్రీ టి.హరీష్ రావు : సభను ఆర్డర్‌లో పెట్టాలి సార్ మీరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : It is in order. Please carry on.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు : (అంతరాయం కల్గిస్తున్న అధికార పార్టీ సభ్యులనుద్దేశించి) మీకు కూడా అలానే జరుగుతుంది, ఏదొక రోజు ఇక్కడికి వస్తారు. మీకు అధికారం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలి. వారిని అదుపులో ఉంచండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : please sit down. Please take your seat.

శ్రీ టి.హరీష్ రావు : ఈటెలరాజేందర్ గారిని కోదండరాం గారిని ఆలంపూర్‌లో అరెస్ట్ చేశారు. తరువాత, ఈటెల రాజేందర్ గారిని జూపల్లి కృష్ణారావు గారిని అరెస్ట్ చేసి ధరూర్ పోలీస్ స్టేషన్‌లో ఉంచటం జరిగింది. ధరూర్ పోలీస్ స్టేషన్‌లో ఉంచిన కొద్దిగంటల సమయం తరువాత మిమ్మల్ని స్వంత పూచీకత్తు మీద వదలి పెడుతున్నామని చెప్పి, రాజేందర్ గారిది, జూపల్లి కృష్ణారావు గారిది సంతకం కూడా తీసుకుని, వారిని వదలి పెట్టారు. అదే విదంగా కోదండరామ్ గారిని కూడా అరెస్ట్ చేసిన తరువాత ముందు రాజోలి పోలీసు స్టేషన్‌లో పెట్టారు. తరువాత శాంతీ నగర్ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఆ తరువాత మధ్యాహ్నం సమయంలో మిమ్మల్ని వదలి పెడుతున్నామని చెప్పి కోదండరామ్ గారిని కూడా స్వంత పూచీకత్తు మీద వదలి పెట్టడం జరిగింది.

నేను హోం మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. మీరు వీళ్లను వదలి పెట్టినట్లుగా పోలీసు స్టేషన్‌లో సంతకాలు తీసుకున్నారా లేదా ? సంతకాలు తీసుకొని వదలి పెట్టిన తరువాత మళ్లీ వాళ్లను తిరిగి ఎందుకు అరెస్ట్ చేశారు సూటిగా సమాధానం చెప్పండి. రాజేందర్ గారిని ధరూర్ పోలీసు స్టేషన్‌లో విడుదల చేసిన తరువాత వారు హైదరాబాద్ వైపు, ఆత్మకూరు వరకు వచ్చారు. ఈ రోజు హోం మంత్రిగారు చెప్పారు శాసన సభ్యులకు తగిన మర్యాద, గౌరవము ఇచ్చామని, అయ్యా మీరు ఇచ్చిన మర్యాద ఎట్లుందంటే ఆత్మకూరు వరకు వచ్చిన తరువాత రోడ్డుకు అడ్డంగా పోలీసు వాహనాలను పెట్టి బందిపోట్లను, దోపిడీ దారులను వెంటాడి ఎలా ఐతే పట్టుకుంటారో ఆవిధంగా వెంటాడి పట్టుకోవడం జరిగింది. శాసనసభ జరుగుతోంది కాబట్టి ఒక సభ్యుడు శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్‌కు వస్తుంటే ఒక విపక్ష నాయకుడ్ని రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెట్టి నిలుపుదల చేసి మిమ్మలను అరెస్ట్ చేస్తున్నామని చెప్పి తిరిగి ఆలంపూర్‌కు తీసుకు వెళ్లారు అధ్యక్షా.

ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని అడిగితే, మాకు పైనుండి ఆదేశాలు వచ్చాయవి అన్నారు. అయ్యా మమ్మల్ని ఇప్పుడే సంతకం తీసుకొని విడుదల చేసినారు అని తెలియపరిస్తే కూడా మాకు హైదరాబాద్ నుండి ఆదేశాలు వచ్చాయి. తిరిగి మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామన్నారు. ఇప్పుడు నేను అడుగుతున్నాను, ఆపైనుంచి ఆదేశాలు ఇచ్చిన వారు ఎవరు ? ఎందుకు ఆదేశాలిచ్చారు ? చట్టం తనపని తాను చేసుకొని పోతుందని ముఖ్యమంత్రి గారు చెబుతుంటారు. వారన్నట్లు అక్కడ చట్టం తన పనిచేసింది స్వంత పూచీకత్తుపై వదలి పెట్టింది. కానీ ఆ చట్టాన్ని పైనుంచి ఎవరో ప్రభావితం చేశారు. ఆ ప్రభావితం మేరకే వారిని తిరిగి అరెస్ట్ చేయడం జరిగిందని ఈరోజు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా.

శాంతినగర్‌లో శ్రీనివాస్‌గౌడ్ గారిని జెఏసి అధ్యక్షులు కోదండరామ్ గారిని కూడా విడుదల చేసిన తరువాత, హైదరాబద్ తిరిగి వస్తున్న క్రమంలో ఆలంపూర్ దగ్గర మాకు హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయి, తిరిగి అరెస్ట్ చేస్తున్నాము అని చెప్పి వారిని, శ్రీనివాస్‌గౌడ్ గారిని అరెస్ట్ చేసి జైలులో పెట్టడం జరిగింది. అధ్యక్షా.

నేను హోం మంత్రి గారిని అడుగుతున్నాను. ఎవరు ఈ రకమైన ఆదేశాలు ఇచ్చారు? విడుదల చేసిందీ మీరే, మళ్లా అరెస్ట్ చేసిందీ మీరే. ఇదంతా కూడా చూస్తూ వుంటే చాలా స్పష్టంగా అర్థమవుతుంది. ఇది కక్ష సాధింపు చర్యలని ఖచ్చితంగా, ఉద్దేశ పూర్వకంగా, ఈ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ పైన తెలంగాణా ప్రజల మీద, తెలంగాణా పౌర సమాజం మీద కక్ష కట్టిందనేది చాలా స్పష్టంగా అర్థమౌతోంది అధ్యక్షా.

తెలంగాణా రైతులకు ఐదు గంటలు కరెంట్ ఇవ్వట్లేదు. తెలంగాణా రైతుల మీద వీళ్లకు కక్ష తెలంగాణా ఉద్యమ కారులను జైళ్లలో పెడతారు. తెలంగాణా ఉద్యోగులను వేధిస్తారు. ఇదే సభలో మాకు అన్యాయం జరిగిందని ప్రశ్నిస్తే, మీ సాక్షిగా ముఖ్యమంత్రి గారు. మీకు ఒక్క పైసా కూడా ఇవ్వము, ఏమి చేసుకుంటారో చేసుకోపో మన్నారు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

దీన్ని బట్టి ఏమి అర్థమౌతోంది సార్ మీకు? స్పీకర్ సార్, తెలంగాణా ప్రజల మీద, తెలంగాణా ఉద్యమ కారుల మీద ప్రభుత్వం పోలీసుల చేత యుద్ధం ప్రకటింప చేస్తోంది. పోలీసులను అడ్డం పెట్టుకొని వేధించే ప్రయత్నం చేస్తోంది. నేను అడుగు తున్నాను, ఇదేమన్నా మొదటి సారి జరిగిందా అధ్యక్షా, గతంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన రోశయ్య గారు శ్రీమతి సోనియా గాంధీ గారిని ఎవరో విమర్శించారని అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య గారు హైదరాబాద్‌లో ఎల్‌బీ స్టేడియం వద్ద రోడ్డు మీద బైటాయించ లేదా, రోశయ్య గారిని ఎవరైనా అరెస్ట్ చేశారా ? ఆ రోజు రోశయ్య గారి మీద కేసు పెట్టారా ? ఆరోజు రోశయ్య గారిని అరెస్ట్ చేశారా ? గతంలో ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉండే ఎన్‌టి. రామారావుగారు, ట్యాంక్ బండ మీద ధర్నా చెయ్య లేదా, రోడ్డ్ మీద బైటాయించ లేదా సార్. ఆరోజు వారిపై కేసులు పెట్టిందా సార్ ఈ ప్రభుత్వం ? సడక్ బంద్ జరుగుతూ ఉంటే ఏమి అవుతుంది, ఏదో ఆకాశం విరిగి భూమిపై పడిందా? గతంలో రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మేము రాజీవ్ రహదారిని ధిగ్బందం చేసినప్పుడు ఆరోజు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అంటే గతంలో రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేషనల్ హైవే, బాంబే హైవేని దిగ్బందం చేసినా ఆరోజు ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈ రోజు ఎందుకు చర్యలు తీసుకున్నారు. ఈ ప్రభుత్వం మీద అవిశ్వాసం పెట్టారనే కక్షతోనే ఈ రోజు రాజేందర్ గారిని జైల్లో పెట్టారు.

అదొక్కటే కాదు సార్ నిన్న చూశాం, తమిళనాడు రాష్ట్రానికి చెందిన డిఎంకే పార్టీ, ఢిల్లీలో యూపిఏ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న 24 గంటల్లోపు సిబిఐతో వారిపై కేసులు బనాయిస్తున్నారు. మీకు విదేశీ కార్లు వ్యవహారం ముందు నుంచే తెలవదా ? మద్దతు ఉపసంహరించుకోగానే గుర్తుకు వచ్చి డిఎంకే పార్టీ వారిపై సీబిఐతో దాడులు జరిపిస్తారా ?

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

మీరు కూర్చోండి మిత్రమా. మేము ఒక్కటే అడుగుతున్నాము. స్పీకర్ సార్ మన పొరుగు రాష్ట్రం తమిళనాడులో మనం చూస్తున్నాం . సార్ మా నాయకుల్ని, ముగ్గురు ఎమ్మెల్యేలను జైళ్లలో పెడితే ఈ సభలోని సభ్యులకే రక్షణ కల్పించక పోతే ప్రజలకు రక్షణ ఎలా కల్పిస్తారు? శాసనసభ సభ్యులకే హక్కులు లేవు, వారికే రక్షణ కల్పించక పోతే ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తారు సభా నాయకులపై అక్రమంగా కేసులు బనాయించి జైళ్లకు పంపుతుంటే ప్రజలకేమి రక్షణ కల్పిస్తారు సార్ మీరు. మా నాయకుణ్నీ అక్రమంగా జైలులో పెట్టి మైకు కూడా మాకు ఇవ్వక పోతే ఎట్లా సార్ మీరు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

నన్ను మాట్లాడ నివ్వట్లేదు సార్, వాళ్లను కంట్రోల్ చెయ్యండి సార్ సభను ఆర్డర్‌లో ఉంచండి సార్. నేను తప్పు మాట్లాడితే మాట్లాడమనండి సార్ , ఉన్న మాట మాట్లాడితే వాళ్లకేంటి సార్ వాళ్లకు మైకు ఇవ్వండి సార్ .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : హరీష్ రావు గారు please carry on.

శ్రీ టి.హరీష్ రావు : సార్ నిన్నా, మొన్నా మన పొరుగు రాష్ట్రం తమిళనాడులో జరుతోంది మనం చూశాం. శ్రీలంకలో ఉన్న తమిళల మీద ఊచ కోత జరుగుతుంటే తమిళుల హక్కులకు భంగం వాటిల్లింది అంటే మన దేశం వెళ్లి పోరాటం చేసింది. ఇక్కడ మన రాష్ట్రంలో మన ప్రాంతంలో మన ప్రజలకు రోజూ అన్యాయం జరుగుతున్నది. రోజుకి ఒకరు చనిపోతున్నారు. నిన్న కూడా మహబూబ్ నగర్ జిల్లా ఆమనగల్ వద్ద కొప్పుల వాసు అనే 22 సంవత్సరాల యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు, ఆవిషయం ఈ ప్రభుత్వానికి పట్టదా. తెలంగాణాలో జరుగుతున్న ఆత్మహత్యలు ఈ ప్రభుత్వానికి పట్టవా? మేము ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమనగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసనసభలో ఒక తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపిద్దామని చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదు. ఇక తెలంగాణా పౌరులు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కోరుతూ రోజుకొక పిట్టల్లాగ చనిపోతున్నా ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రి గారికి పట్టే పరిస్థితి కనపడటం లేదు . ముఖ్యమంత్రి గారైనా ఎవరైనా తెలుసుకోవాల్సింది ఒక్కటే. కిరణ్‌కుమారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత వచ్చింది కాదు తెలంగాణా ఉద్యమం. కిరణ్‌కుమారెడ్డిగారు రాక ముందు నుంచే ఉంది, ఈ తెలంగాణా ఉద్యమం. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు దిగిపోయినా ఉద్యమం ఉంటుంది. తెలంగాణా వచ్చేవరకు కూడా ఈ తెలంగాణా ఉద్యమం ఉంటుంది, కొనసాగుతుంది తప్ప ఇది ఆగదు సార్. దయచేసి నేను కోరేది ఒకటే, ఈవేళ మా రాజేందర్ గారు జైలులో ఉంటే ఏదో అయ్యిందని మేమేమీ బాధ పడటంలేదు సార్.

మ.12.00

రాజేందర్ గారు, జూపల్లి కృష్ణారావు గారు జైల్లో ఉన్నంత మాత్రాన మాకు నష్టమేమీ జరుగదు, జైల్లో కూడా జై తెలంగాణానే అంటారు. అక్కడి ఖైదీలను కూడా ఉద్యమం వైపుకు మళ్లిస్తారు. మా ఉద్యోగుల మీద, తెలంగాణా ప్రజల మీద దాడి చేస్తున్నందుకే మా బాధ. అలాగే తెలంగాణా ఉద్యమం పట్ల ఈ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నందుకు ప్రశ్నిస్తున్నాం. ఈ ప్రభుత్వం శాసన సభ్యులను నడిరోడ్డు మీద అరెస్ట్ చేసింది. రాజేందర్ గారేమన్నా పారిపోతారా? మధ్యాహ్న సమయంలో రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెట్టి ఆత్మకూరులో నడిరోడ్డుమీద అరెస్ట్ చేయవలసిన అవసరం ఏముంది ? ప్రొఫెసర్ కోదండరాం గారిని నడిరోడ్డుమీద అరెస్ట్ చేయవలసిన అవసరం ఏముందని మేము అడుగుతున్న ప్రశ్న. ఇవాళ రాజేందర్ గారు, జూపల్లి కృష్ణారావు, కోదండరాం, శ్రీనివాస్ గౌడ్ గార్లను అరెస్ట్ చేయడమనేది అమానుషం, అప్రజాస్వామికం,

అహంకార పూరిత చర్యలే తప్ప మరొకటి కాదని భావిస్తున్నాను. ఇవాళ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను, హోంమంత్రి గారూ, మీరు అత్మసాక్షిగా పోలీసు అధికారులు, సీమాంధ్రవారు రాసిచ్చినట్లు కాకుండా, ఇంద్రారెడ్డిగారిని తలచుకొని వాస్తవంగా సమాధానం చెప్పండి. సభను ప్రక్కదోవ పట్టించకండి. హోంమంత్రి గారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను, రాజేందర్ గారు సంఘటన జరిగినప్పుడు సంఘటనా స్థలంలో ఉన్నాడా? లేనప్పుడు ఎందుకు అరెస్ట్ చేశారు? ముందు సొంత పూచీకత్తుపైన విడుదల చేసి మరలా ఎందుకు అరెస్ట్ చేశారు? పైనుంచి ఆదేశాలు వచ్చాయన్నారు, ఆ ఆదేశాలిచ్చిన అధికారి ఎవరు? ఎందకు ఆదేశాలిచ్చారనేదానికి సూటిగా సమాధానం చెప్పమనండి. ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్ట్ చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి)ః సార్, తెలంగాణా ఉద్యమం గత 60 సంత్సరాలుగా జరుగుతున్నది, తెలంగాణా కావాలని ప్రజలు కోరుకుంటున్న ఉద్యమం.

MR. DEPTY SPEAKER : Clarification on the statement please.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః దాని విషయమై మాట్లాడుతున్నాను అధ్యక్షా, ప్రస్తుతం బంద్ ఎందుకు జరుగుతున్నది? అరెస్ట్‌లెందుకు జరుగుతున్నాయి? దానికి మూలం ఏమిటి? కేంద్ర ప్రభుత్వంలోని సోనియా గాంధీ గారు, మన్మోహన్ సింగ్ గారు అనేక సార్లు తెలంగాణా ఇస్తామని చెప్పారు. ఆ ఇచ్చే తెలంగాణా తొందరగా ఇవ్వమని ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుంటే బాగుంటుంది కదా. అలా చొరవ తీసుకోక పోగా మా పార్టీమీద నిందలేశారు. మా నాయకుడైన చంద్రబాబు గారు మాపార్టీ తరపున లెటర్ ద్వారా మా అభిప్రాయాన్ని చెప్పారు. అన్ని రాజకీయ పక్షాలు కోరుకుంటున్న తరుణంలో మీరు ఇప్పటికైనా కళ్లు తెరచి వాస్తవాల్ని అర్థం చేసుకోమని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. అరెస్ట్‌లు చేయడంవల్ల ఉద్యమం ఆగుతుందా? అరెస్ట్‌లు చేయడంవల్ల ఎవరికి ఉపయోగం జరుగుతుందో, ఏ రకమైన ఇబ్బందులు తలెత్తుతాయో మీకు అర్థమౌతుందా? అరెస్ట్‌లు చేశామని మీరు సంతోషపడతారేమోగానీ, రాజకీయంగా కానీ, వ్యవస్థా పరంగా కానీ,ఏ రకంగా కూడా రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదు. తెలంగాణా ప్రజలు కోరుకుంటున్న తెలంగాణాను ఇవ్వటానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు చొరవతీసుకోవాల్సిన అవసరం ఉంది. మీరే తెలంగాణా ఇస్తామని చెపుతున్నారు, ఒకాయన 30 రోజుల్లో తెలంగాణా ఇస్తామని చెపుతాడు, మరొకరు ఇది దోశ పోసినంత సులువు కాదని, నెలంటే 30 రోజులు కాదని, వారమంటే ఏడు రోజులు కాదని చెపుతూ, ఈ రకంగా తెలంగాణా ప్రజలను అవమానపరుస్తున్నారు, ఇది న్యాయం కాదు. మీరు పెట్టిన చిక్కును మీరే విడదీయాలి. చిక్కును విడదీయ లేని అసమర్థ ప్రభుత్వం కేంద్రంలో ఉంది కాబట్టి సమస్యలొస్తున్నాయి. దయచేసి దీన్ని మీరు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. యంఎల్ఏ రాజేందర్ గారిని ముందే అరెస్ట్ చేశారు, కోదండరాం గారిని అరెస్ట్ చేశారు, మరలా వదిలేశారు. విడుదలైన వారు సగం దూరం వచ్చారు, మరలా వారిని అరెస్ట్ చేయవలసి అవసరం ఏమొచ్చింది? ముఖ్యమంత్రి గారూ, మీరు ముఖ్యమంత్రి కాబట్టి నవ్వటానికి మీకు వెసులు బాటు ఉంది కాబట్టి నవ్వుకుంటున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

ఆగండీ, తప్పు మాట్లాడినామా? ఊరుకోవయ్యా ఊరుకో.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః నవ్వటం తప్పు ఎలా అవుతుంది?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : మంచిగా మాట్లాడితే కూడా ఇట్లేకనపడుతుంది. మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి మీకు చాలా సంతోషంగా అనిపిస్తుంది. గ్రామాల్లో ఒక్క గంట కూడా కరెంటు లేకపోవడంపై చర్చ జరపాలని కోరితే నిన్న రాత్రి మాకు కరెంటు లేకుండా చేసి, 11.30 గంటలకు మొత్తం లైట్లన్నీ ఆపేశారు. ఐదారు వందల పోలీసుల్ని పెట్టి మమ్మల్ని దొంగల్ని పట్టుకుపోయినట్లు పట్టుకుపోయారు. ఇది న్యాయమా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

ఒక్క నిమిషం మాట్లాడనీయండి సార్. ప్రభుత్వం శాసన సభ్యుల పట్ల ఇలా అమర్యాదగా ప్రవర్తించడం సరికాదు. మీరు ఎప్పుడూ అధికారంలోనే ఉంటారని భావించొద్దు. మీరు ప్రతిపక్షంలోకి వచ్చినప్పుడు పరిస్థితులు అర్థమవుతాయి. ఈ సభకు వచ్చేది దేనికి సార్? ప్రజా సమస్యల మీద ప్రభుత్వం దృష్టికి తీసుకురావటానికి, సమస్యలు పరిష్కరించటానికే సభ ఉన్నది తప్ప, ఈ రకంగా ప్రజా ప్రతినిధుల పట్ల అమర్యాదగా ప్రవర్తించి సమస్యనుంచి తప్పించుకొనే ప్రయత్నం చేయద్దు. తెలంగాణా సమస్యపై, విద్యుత్తు సమస్యపై కూడా మీరు తప్పించుకొని తిరుగుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదని తెలియజేస్తూ, అక్రమంగా అరెస్ట్ చేసిన శాసన సభ్యులను, కోదండరాం గారిని బేషరతుగా విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి : అధ్యక్షా, పెద్దలు సడక్ బంద్ గురించి మాట్లాడుతున్నారు, సభ ముగిసినప్పుడు సభనుంచి వెళ్లిపోవడమనేది ఆనవాయితీ. వారేమో సభలో ఉంటామంటారు. కరెంటు పోతే దానికి ప్రభుత్వానికేమి సంబంధముంది? ప్రభుత్వమనేది స్పీకర్ గారి ఆధీనంలో ఉండే వ్యవస్థ, కరెంటు పోవడానికి, ప్రభుత్వానికి ముడిపెట్టి మాట్లాడితే ఎలా? వారికి అన్నీ తెలుసు, తెలిసినా ఈ విధంగా మాట్లాడటమేంటి అధ్యక్షా. వారు ఆరు సార్లు శాసన సభకు ఎన్నికైన సీనియర్ శాసన సభ్యులు. వారు మాలాంటి వారికి చెప్పాలి కానీ, వారే ఇలా మాట్లాడితే ఇది ఎంతవరకు సమంజసం ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నర్సింహులు గారు, దయచేసి కూర్చోండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : చీఫ్ విప్ గారు చెపుతుంటే నాకు నవ్వు వస్తున్నది సార్. వైయస్ రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా సభలో గంటల కొద్ది ఉండిన రోజులున్నాయి. అయినా వారిని గౌరవించారే తప్ప, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ జి. మల్లేశ్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మన శాసన సభలో జరుగుతున్న తీరు తెన్నులను ప్రజలందరూ రెండు కళ్లతో గమనిస్తున్నారు. సభలో సభ్యులు కామెంట్రీ ఆపడం మంచిది. తమరి ద్వారా మనవి చేసేదేమింటంటే సడక్ బంద్ ఉద్యమం కానీ, మరో ఉద్యమం కానీ, అరెస్ట్‌లు కానీ ఎందుకు జరుగుతున్నాయి? ప్రత్యేక తెలంగాణా ఉద్యమమే దీనికి ప్రధాన కారణం. తెలంగాణా తెచ్చేది మేమే అని, ఇచ్చేది మేమే అని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టి, కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో పెట్టి, అనేక కమిషన్స్ వేసి, ఒక మంత్రి అయితే తెలంగాణా

ప్రకటించిన తరువాత కూడా నెల, వారం రోజులని గడువులు పెట్టి, ఆశ చూపించి ఇవ్వకం పోవడం వల్ల వెయ్యిమందికి పైగా యువజన విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకోవడానికి కారణం అయ్యింది.

మ.12.10

ప్రత్యేక తెలంగాణా సమస్య వలన ఈ రోజున ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని తమకు తెలియచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ముసిముసిగా నవ్వుతూ ఆనందంగా ఉన్నాడు. ఆయన ఆనందంగా ఉండాలని మేము కోరుతున్నాం. ఆయన ముఖ్యమంత్రిగా మరికొంత కాలం ఉన్నా మాకు అభ్యంతరం లేదు. అయితే అధ్యక్షా ఇక్కడ..

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అయ్. ఆగండి.

(సభలో నవ్వులు)

మిష్టర్ డిప్యూటి స్పీకర్ఃనరసింహులుగారు..

శ్రీ జి. మల్లేష్ఃవాళ్లకు (అధికార పక్షంలో కొంత మంది సభ్యులనుద్దేశించి) ట్రైనింగ్ క్లాసులు పెట్టాలి. ముఖ్యమంత్రి గారిని పొగిడేదాక కూడా సహించలేకపోతున్నారు.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ఃమల్లేష్‌గారు.. భాషను మనం అనుకరించాలి.

శ్రీ జి. మల్లేష్ఃఅధ్యక్షా, సభలో తెలంగాణా తీర్మానం ప్రవేశపెట్టే విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుంటే ఈ రాష్ట్రంలో రావణకాష్టాన్ని ఆపవచ్చని తెలియచేస్తున్నాను. అలా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింపచేసే శక్తి లేకపోతే ముఖ్యమంత్రికి ఆ స్థానంలో కూర్చునే హక్కు లేదు. ఎందుకంటే అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేసే విషయం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది నిజమా? అబద్దమా?

(అబద్దం అని కాంగ్రెస్ పార్టీ సభ్యుల వైపు నుంచి వినపడింది)

మిష్టర్ డిప్యూటి స్పీకర్ఃముఖ్యమంత్రిగారు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్‌రెడ్డి (ముఖ్యమంత్రి)ఃమీ దయాదాక్షిణ్యాల వలన నేను ముఖ్యమంత్రిగా లేనిక్కడ. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు. మా నాయకత్వం శ్రీమతి సోనియా గాంధీ గారి ఆదేశాలతో, మా శాసనసభ్యుల సహకారంతో నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాను. ఈ కుర్చీని లాగేయడానికి మీరు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అంత సులభంగా కాంగ్రెస్ పార్టీ ఈ కుర్చీని వదలదు. 2014వ సంవత్సరంలో జరగబోయే శాసనసభ ఎన్నికలలో మా పార్టీ గెలిచి ఈ సభకు వస్తాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ జి. మల్లేష్ఃమేము ముఖ్యమంత్రిగారికి వ్యతిరేకం కాదు. ముఖ్యమంత్రిగారంటే మాకు అభిమానం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిష్టర్ డిప్యూటి స్పీకర్ః దయచేసి విషయానికి రండి. క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ జి. మల్లేష్ః నాల్గవ ముఖ్యమంత్రి వచ్చినా నాకేమి అభ్యంతరం లేదు సార్. నా మనవి ఏమిటంటే ప్రత్యేక తెలంగాణా విషయం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచింది కాబట్టి, అనేకసార్లు చెప్పింది కాబట్టి, ఈ రోజున సభలో విప్ జారీ చేసి, తీర్మానం ప్రవేశపెట్టి, అధిష్టానం ఆమోదానికి ఢిల్లీకి పంపించండి. ఆ సంగతేదో ఢిల్లీలో చూసుకుందాం. అలా చేయడంలో మీకేమి బాధ లేదు కదా! అధ్యక్షా. అది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నది కదా! ముఖ్యమంత్రి గారేమంటారంటే 'సీమాంధ్ర నాయకులు ఎక్కువ మంది ఉన్నారు కాబట్టి, ఈ తీర్మానం పాస్ కాదు' అని. అధ్యక్షా, మీరు ఈ విషయంలో విప్ జారీ చేయమని తమరికి సలహా ఇస్తున్నాను. అలా చేయకపోతే, ఈ (తెలంగాణా) సమస్య ఉన్నంతసేపు, సభలో రావణకాష్టం ఆగదు. సడక్ యోజన, సడక్ బంద్ జరపడం అందులో భాగమే. పై కార్యక్రమాలలో నేను పాల్గొన్నాను. అలా పాల్గొన్న వారిని అరెస్టు చేయించారు. అరెస్టయిన వాళ్లలో నేను కూడా ఉన్నాను. అసలు మేము రోడ్డు మీదకే రాలేదు అధ్యక్షా. ఒక గ్రామం నుంచి రోడ్డు వైపుకు నడుచుకుంటూ వెళ్తున్నాం. ఆంధ్ర పోలీస్ అధికారులతో మూకుమ్మడిగా వచ్చి మమ్ములను వ్యాన్‌లలో ఎక్కించి, అవమానకర పద్ధతిలో తీసుకువచ్చి సాయంత్రం 6 గంటల వరకు జైళ్లో ఉంచారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా. ప్రభుత్వం శాసనసభ సభ్యుల హక్కులనే రక్షించ లేకపోతే, ప్రజలకు ఎలా మేలు చేస్తారు. ప్రజల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రతి ఒక్క శాసనసభ్యుడిపైన ఉంది. ప్రజా సమస్యల మీద చర్చని జరిపి, ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలి. ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే, తెలంగాణా పౌరుల మీద, నాయకుల మీద పెట్టినటువంటి కేసులను బేషరతుగా ఎత్తివేసి, శాసనసభలో ముఖ్యంగా విద్యుత్ పైన, ఇంకా మిగతా విషయాల మీద చర్చని చేపట్టాలి. తెలంగాణా పౌరుల మీద, నాయకుల మీద పెట్టిన కేసుల విషయంలో ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించాలని తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir, on the Statement given by the Hon'ble Home Minister about the issue which was raised by MIM Party, it has hardly been spoken and the true facts have not been brought to the notice of this House. I say this because the incident which had taken place at Mominpet Mosque yesterday night has not been touched. This Mosque was situated besides Hanuman Temple. For the past one year ie., since the last Ramzan month, every evening only at the time of Maghrib prayers, from the Temple they started playing Bhajan. During the last one year, repeated requests have been made to the Temple authorities requesting them to stop playing Bhajan for five minutes and again the Bhajan can be resumed after completion of Muslim Prayers. The Temple Committee instead of agreeing for the request made by the Mosque, they continued to play the Bhajan at the time of Muslim Prayers.

Yesterday Sir, as the Hon'ble Minister said that a few Muslim youth went to the Temple with shoes. It is false. They just went and stood outside the Temple. They never entered the Temple. From outside, they again made a request to the Temple Committee to please either reduce the sound or just close the sound during the prayer time ie., hardly for five to seven minutes. Instead of listening to the requests, the people from the Temple have come out and beaten those boys black and blue. The Hon'ble Minister says that the Police came and dispersed the crowd. No. Again it is false.

جتنے لوگ مسجد میں تھے، پولیس وہاں پر آنے کے بعد ان کو بے تحاشہ مارتی ہے، ان کا کام کچھ نہیں کرتی، ان کو مسجد میں ڈال کر روک دیتے ہیں، اور اس کے بعد مسلسل آدھے گھنٹے تک مسجد پر سنگباری ہوتی ہے، لوگ وہاں پر جمع ہوتے ہیں، اس کے بعد مسجد میں جتنے لوگ تھے، پولیس والے ان کو پکڑتے ہیں، اس کے ساتھ ہی ساتھ بستی میں جتنے مسلمان تھے، پولیس ان کو بھی پکڑتی ہے۔ میں آپ کے ذریعہ ہوم منسٹر صاحبہ سے پوچھنا چاہتا ہوں کہ آپ نے جتنی گرفتاریاں کی ہیں، کیا آپ بتا سکتے ہیں کہ ان میں کتنے مسلمان ہیں اور کتنے ہندو ہیں۔ اب تک ایک بھی ہندو کو یا مندر کمیٹی کے ایک بھی آدمی کو نہیں پکڑا گیا، پکڑا گیا تو صرف مسلمانوں کو، مسجد کمیٹی کے لوگوں کو جو اسی برس، ستر برس اور ساٹھ برس کے ہیں، ان کو پکڑا گیا، اور ایک دو کو نہیں پکڑا گیا، پچاس آدمیوں کو پکڑا گیا۔ کیا یہ انصاف ہے؟ آخر کتنا ظلم کرے گی یہ حکومت مسلمانوں پر؟ ہر جگہ پر ظلم! سنگاریڈی میں ظلم ہوا، ادونی میں ظلم ہوا، نظام آباد میں ظلم ہوا، عادل آباد میں ظلم ہوا، اب انت پور میں بھی ظلم ہو رہا ہے۔

The Hon'ble Minister says that she does not have information about the Ananthapur incident. Kindly call for information. We are talking about atrocities on women in the entire Country. In Anantapur, the Principal of the School/ College molested the Muslim girl two years back and the Government has not acted upon it.

మ.12.20

Sir, this Government has failed to institute any action against that official. This Government ought to have suspended him forthwith. In spite of lapse of two years, no action has been initiated against the persons who molested the muslim girl in Ananthapur. Now they are getting the video clippings and telling that about 50 muslim innocent youth had agitated against the Principal and as such they want to take action against them. For what purpose, did these persons agitate, because a muslim girl was molested.

ایک عورت آپ بھی ہیں ہوم منسٹر صاحبہ! وہاں پر ایک عورت کو پکڑ کر زیادتی کی گئی، اور میں کہتا ہوں کہ وہ لڑکی ایک مسلمان ہے، یہ کہہ کر حکومت خاموش ہے، اگر مسلمان کی جگہ کوئی بی سی، ایس سی یا ایس ٹی ہوتی یا پھر کوئی ہندو ہوتی تو کیا آپ خاموش بیٹھتے؟ مسلمان کہہ کر دو برس سے خاموش بیٹھ کر احتجاج کرنے والوں کو آپ پکڑ کر جیل میں ڈال رہے ہیں۔ کیا یہ انصاف ہے؟ ایک عورت کی عزت ہے تو عورت کی عزت ہے، وہاں یہ نہیں دیکھنا چاہئے کہ وہ مسلمان ہے یا ہندو ہے یا کرسچن ہے، آپ کو دیکھنا ہے کہ وہ عورت ہے، اور عورت کے ساتھ یہ ظلم ہوا، اور اس پر احتجاج کرے تو یہ ظلم وستم کیا جاتا ہے۔ صاحب! میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ آپ ظلم نہ کیجئے۔ میں نے یہاں پرسوں بھی کہا تھا کہ آپ کو ہم سے دشمنی ہے، ہم سے اختلاف ہے تو آپ جتنے کیس بک کرنا چاہتے ہیں، ہم پر کیجئے، مجلس اتحاد المسلمین یا اکبرالدین اویسی مقدمات سے درنے والے یا گھبرانے والے کا نام نہیں ہے، ہم ڈرنے والے نہیں ہیں، آپ پھانسی پر بھی چڑھادیں، تو ہم ڈرنے والے نہیں ہیں۔ لیکن حکومت کی عادت ہے، اور کانگریس کی بھی عادت رہی ہے، صحیح کہا ہے ہمارے ٹی آر ایس کے ہرش راؤ صاحب نے کہ کرونا ندھی نے support وہاں سے withdraw کیا تو ان کے گھر پر سی بی آئی آجاتی ہے، مجلس تائید سے دست بردار ہوتی ہے تو اکبرالدین اویسی پر کیسس ہوتے ہیں، اور کیسے کیسس؟

Several cases were booked against me under the guise of waging war against the Government and sedition. Who are you? You cannot judge my sincerity, honesty and loyalty and my commitment for this country. It is my country. I like my country. I love my country. I will never go against the spirit and interests of my beloved country.

یہاں پر ٹی آر ایس کے لوگوں نے No Confidence Motion لایا اور حکومت کو گرانے کی بات کی، تو آج میں یہ سمجھتا ہوں کہ یہ سیکشنس Sedition اور Waging war against the Government آپ پر بھی آجائیں گے، تو آپ اس طریقہ سے ناانصافی نہ کریں، آپ مسلمانوں کے ساتھ انصاف کریں۔ اگر آپ واقعی سیکولر ہیں تو مومن پیٹ میں جن بے قصور مسلمانوں کو آپ نے گرفتار کیا ہے، ان کو رہائی دینا چاہئے، اور اس کے ساتھ ہی ساتھ آپ کی ذمہ داری ہے کہ وہ پرنسپال جس نے ایک معصوم بچی پر دست درازی کرنے کی کوشش کی، اس کی عزت پر ہاتھ ڈالنے کی کوشش کی، اس کو سسپنڈ کیا جائے اور اس کو گرفتار کیا جائے، اور اس کا ٹرائل ایک Fast Track Court کے ذریعہ کرکے اس کو سزا دینا چاہئے، یہ انصاف ہوتا ہے۔ آپ اتنت پور میں اگر ایسی گرفتاریاں کریں گے تو یہ صحیح نہیں ہوگا۔ اگر یہ حکومت واقعی سیکولر ہے، مسلمانوں کے ساتھ ہمدردی رکھتی ہے تو اسے چاہئے کہ وہ مسلمانوں کے ساتھ انصاف کرے، اور وہ پولیس آفسرس جو وقار آباد کے ہوں یا اتنت پور کے ہوں، جنہوں نے غیر ضروری مسلمانوں کو گرفتار کیا ہے، ان پولیس آفسرس کے خلاف بھی کاروائی ہونی چاہئے۔ اس کے علاوہ ہوم منسٹر صاحبہ نے جو میٹنگ بلائی تھی، اس میں مسلمان بچوں کے ہسٹری شیٹس اور روڈی شیٹس بند کرنے کی بات کہی گئی تھی، لیکن آج تک بھی یہ کام نہیں ہوا۔ سی ایم صاحب نے کہا تھا کہ First time offenders کے کیسوں کو واپس لیا جائے گا، لیکن آج تک یہ کام بھی نہیں کیا گیا۔ مکہ مسجد بم دھماکوں کے سلسلہ میں جن لوگوں کو پکڑا گیا تھا، وہ کورٹ سے باعزت بری ہوئے، لیکن جنہیں نہیں پکڑا گیا، جو بے قصور تھے، ان کے کیسوں کو withdraw کرنے کا وعدہ کیا گیا تھا، لیکن آج تک بھی وہ کیسس withdraw نہیں ہوئے۔ مکہ مسجد بم دھماکوں کے سلسلہ میں بچوں پر ظلم و زیادتی کرنے والے وہ پولیس آفسرس جنہوں نے 3rd degree کا استعمال کیا، ان کے خلاف کوئی کاروائی نہیں کی گئی، ان کو قانون کے دائرہ میں نہیں لایا گیا، ظلم پر ظلم کرتے جارہے ہیں، اور ان کو Character Certificates دئے گئے۔ تو مسلمانوں کے ساتھ اس طرح سے مسلسل ناانصافی ہورہی ہے اور پولیس کے ذریعہ ہم کو ڈرانے اور دھمکانے کی جو سازش کی جارہی ہے، میں حکومت کو خبردار کرتا ہوں کہ پولیس ہم کو ڈرا نہیں سکتی، پولیس کے ذریعہ آپ ہم کو جھکا نہیں سکتے، ہم آج مرنے تیار ہیں، لڑنے تیار ہیں، لیکن اپنی عزت کا سودا کرنے تیار نہیں ہیں، ہم آپ کے سامنے جھکنے کو بھی تیار نہیں ہیں، آج اگر ضرورت پڑتی ہے تو ہم تختۂ دار پر چڑھ جائیں گے، پھانسی پر لٹک جائیں گے، لیکن اپنے حق کے لئے گردن نہیں جھکائیں گے۔ آپ سمجھتے ہیں کہ آپ ہمیں جھکا دیں گے تو ڈرنے والوں کا نام مجلس نہیں ہے، ہم مسلمانوں کے حق کے لئے لڑتے رہے ہیں، اور لڑتے رہیں گے، اور اس وقت تک مسلمانوں کے حق کے لئے لڑتے رہیں گے جب تک کہ مسلمانوں کو ان کا حق اور انصاف نہیں ملتا۔ میں آپ کے ذریعہ پھر سے مطالبہ کرتا ہوں آپ نے مسلمانوں کے خلاف جو مقدمات دائر کئے ہیں، ان کو واپس لیں، جن کو گرفتار کیا ہے، ان کو فوراً رہا کریں اور خاطی پولیس والوں کے خلاف فوراً کاروائی کریں اور یہ strong message دیں کہ یہاں پر مسلمانوں کو نہیں دیکھا جاتا، عورت عورت ہے، اس کی عزت عزت ہے، اس کو دیکھا جاتا ہے، یہ message دینا آج وقت کا تقاضہ ہے اور آپ کی ذمہ داری ہے۔ میں امید کرتا ہوں کہ آپ ہماری دشمنی میں اتنے اندھے نہیں ہوں گے کہ حق کو بھول جائیں گے، حق کا ساتھ دیجئے اور جو حق ہے، وہ فیصلہ کیجئے، ورنہ مجلس اس وقت تک احتجاج کرے گی جب تک کہ وہ مسلمانوں کا حق حاصل نہیں کرلیتی۔

డా. నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూల్) ః ఈ రోజు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు. చంద్రశేఖర ఆజాద్, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురూ మొదలైన వారందరూ నవ్వుతూ ఉరికంబం ఎక్కిన రోజు. నేను తమ ద్వారా గౌరవ ముఖ్య మంత్రి గారికి సడక్ బంద్ విషయంలో స్పష్టంగా చెప్పదలచాను. ప్రపంచ చరిత్రలో, ఏ దేశ చరిత్రలో అయినా 1,000 మంది యువతీ యువకులు ఒక రాష్ట్రం కోసం తమ హక్కుల కోసం ఆత్మ బలిదానం చేసుకున్న సంఘటనలు ఉన్నాయా అని ప్రశ్నిస్తున్నాను. వారంతా ఈ రాష్ట్రంలో భాగం కాదా, వారు రాష్ట్రంలో భాగమయితే అంత మంది చనిపోతే సభకు వారి గురించి పట్టదా? సభలో ఆ విషయం గురించి చర్చించరా? ఈ రోజు సడక్ బంద్ ఎందుకు చేయవలసి వచ్చిందో అందరికి తెలుసు. ఇక్కడ మూడు సంవత్సరాల నుండి తెలంగాణా అంశం చర్చించకుండా చేసి, మమ్ములను రోడ్డు మీదకు నెట్టివేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుంది. అందుకే సడక్ బంద్ చేయవలసి వచ్చింది.

(అంతరాయం)

వారిని ఎంతయినా ఒర్లుకోమనండి. మా హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటాము. తెలంగాణా నా జన్మ హక్కు.

(అంతరాయం)

నన్ను ఎవరూ ఆపలేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః చెయిర్‌ని అడ్రస్ చేస్తూ మాట్లాడండి. రన్నింగ్ కామెంటరీ వద్దు.

డా. నాగం జనార్ధనరెడ్డి ః అధ్యక్షా, 1956 నవంబరు 1వ తేదీకన్నా ముందు చూసినట్లయితే, పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది. అది అమలు కాలేదు. 1969 ఉద్యమం తరువాత ప్రాణాలు బలిగొంటూనే ఉన్నారు. తరువాత సిక్స్ పాయింట్ ఫార్ములాను తీసుకువచ్చారు. దానిని అమలు చేయలేదు. దాని కోసం ఉత్తర్వు నెం ః610ని తీసుకువచ్చారు. అది కూడా అమలు జరగలేదు. అది అమలు జరగాలని గిర్‌గ్లానీ కమీషన్‌ని తీసుకువచ్చారు. ఆ రిపోర్ట్ కూడా అమలు చేయలేదు.

కాబట్టే మేము రోడ్డు ఎక్కాము. సడక్‌బంద్‌లో ఎవరిని అరెస్ట్ చేశారు? ఆ రోజు అక్కడ కారు దిగుతూ ఉంటే, పోలీసులు చట్టుముట్టి పత్రికల, మీడియా సాక్షిగా మొత్తం వారందరిని జీపు ఎక్కించుకొని రాజోలిబండ పోలీసు స్టేషనుకు తరలించారు. మధ్యాహ్నం తరువాత వదలిపెట్టారు. వారు పోలీసు కస్టడీలో ఉన్న తరువాత జరిగిన సంఘటనలకు సెక్షన్ 145,147,149, పిడి ఆక్ట్ క్రింద ఏ విధంగా అరెస్ట్ చేస్తారు? ఒక పార్టీ సభా నాయకుడయిన ఈటెల రాజేందర్, జూపల్లి కృష్ణారావు, కోదండరాం, శ్రీనివాస గౌడ్, జితేందర్ రెడ్డి ఎవరయినా ఒకరు ఏదయినా పగులగొట్టినట్లయితే శిక్షించండి. కానీ అలా జరగలేదు. అలా జరిగింది అంటే, నేను నా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

మ.12.30

తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై మీరు చర్యలు తీసుకోండి. ఇక్కడ మమ్మల్ని రక్షించాల్సిన బాధ్యత మీదే. శాసనసభ్యులపై కూడా తప్పుడు కేసులు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను. మీరు మాకు న్యాయం చేయండి. ఇక్కడ నుండి కొంత మందిని ముఖ్య మంత్రి గారు పంపి వారిని ఎప్పుడు అరెస్ట్ చేశారన్న విషయాలను తెలుసుకోండి. వారిని వెళ్లిపొమ్మని సంతకాలు తీసుకొని, పోలీసు స్టేషన్ నుండి బయటకు పంపిన తరువాత వారు రాజోలీబండ నుండి ఆత్మకూరు వరకు వెళ్లారు. మళ్లీ వారిని అక్కడ నుండి

వెనక్కి తీసుకువచ్చారు. ఇదేమి పరిపాలన అధ్యక్షా. జిల్లా పోలీసు యంత్రాంగం మా పై అధికారుల నుండి వచ్చిన ఆదేశాల ప్రకారమే అరెస్ట్ చేసినట్లు చెపుతోంది. ఇది ప్రజా ఉద్యమం. పోలీసులు దీన్ని అణచలేరని నేను చెపుతున్నాను. ఎవరెన్ని చేసినా ఈ ఉద్యమం ఆగదు. తెలంగాణా సాధించి తీరుతాం. కేసులను తక్షణమే విత్‌డ్రా చేసుకోవాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీలకైనా, ప్రజా సంఘాలకైనా నిరసన తెలియజేసే హక్కు ఉంటుంది. ఆ హక్కులకు భంగం కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఈ రోజు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానం బ్రిటీష్ పరిపాలనను తలపించే విధంగా ఉంది. ఎవరూ వారికి వ్యతిరేకంగా మాట్లాడరాదు. ఎవరూ వారికి ఎదురు తిరగకూడదు. ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా, ఎదురు తిరిగి మాట్లాడినా, వారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని, వ్యవస్థలన్నింటినీ వాడుకొని, ఈ రోజు భ్రష్ట పట్టిస్తున్నారు.

రైతులకు మద్దతు ధర లేదని, రైతులు రోడ్డెక్కి రెండు సంవత్సరాల క్రితం ధర్నాలు చేస్తే, రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది. అదే విధంగా, విద్యుత్ ఛార్జీలను పెంచారని ప్రజలు, వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు నిరసనలు తెలుపుతూ, రోడ్డుమీదకు వస్తే వారిపై కూడా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. ఈ రోజు వారికి (ప్రభుత్వానికి) అనుకూలంగా ఉంటే మంత్రి పదవులు ఇస్తామంటారు, సచ్చీలురంటారు. వారిని కాదని బయటకు వస్తే, సి.బి.ఐ. లాంటి సంస్థలను కూడా వాడుకొని రాజకీయ వ్యవస్థను భ్రష్ట పట్టిస్తున్నారు. ఈ రోజు సి.బి.ఐ.ని, పోలీసు వ్యవస్థను రాజకీయ అవసరాలకు వాడుకొంటున్నారు. ఇది నేను అనడం లేదు. పార్లమెంట్‌లో యు.పి.ఏ.కు మద్దతు ఇచ్చినటువంటి అన్ని రాజకీయ పార్టిలు కూడా కాంగ్రెస్ పార్టీని నిలదీయడం జరిగింది. కాదని వారిని చెప్పమనండి. ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారి విషయంలో జరిగిన దాన్ని, ప్రక్క రాష్ట్రంలో...

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, సడక్‌బంద్‌లో జరిగినటువంటి....

(అంతరాయం)

MR.DY. SPEAKER: You please wait. Let the Government Chief Whip speak.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, వారు సబ్జక్ట్ నుండి డీవియేటై వేరే వేరే అంశాలు మాట్లాడుతున్నారు. శాసనసభ్యుల అరెస్ట్‌పై జరుగుతున్న చర్చకు సంబంధించి మాట్లాడకుండా వేరే అంశాలపై మాట్లాడుతారెందుకు? ఆ విధంగా వారు సబ్జక్ట్ డీవియేటై మాట్లాడ్డం సరైంది కాదు.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, నేను సబ్జక్ట్ నుండి డీవియేట్ కాలేదు. ఈ రోజు జరుగుతున్న విషయాన్ని ప్రజలు కూడా గమనించారు. మీతో (ప్రభుత్వం) ఉంటే ఒక లాగా, మీతో లేకపోతే మరోలాగా ఉన్న విషయాన్ని స్పష్టంగా ప్రజలు కూడా గమనించారు. ఈ రోజు యు.పి.ఏ. భాగస్వామ్య పార్టీలు కూడా పార్లమెంట్‌లో కామెంట్ చేశాయి. సి.బి.ఐ.ని రాజకీయ అవసరాలకోసం వాడుకొంటున్నారని నేను చెపుతున్న మాట కాదు. ఏదేమైనా, ప్రజలకు అవసరమైన విషయాల నిమిత్తం ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు

రాజకీయ పార్టీలకు ఉంటుంది. ఆ హక్కుకి భంగం కలిగించే పరిస్థితిని ప్రభుత్వం తీసుకురాకూడదనే మేం కోరుతున్నాం. ఈటెల రాజేందర్ గార్ని, ఇతర శాసనసభ్యులెవర్నైతే అరెస్ట్ చేశారో వారిని వెంటనే విడుదల చేయండి. వారిపైన ఉన్న కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వై. శ్రీనివాసరెడ్డి (మహబూబ్‌నగర్): అధ్యక్షా, 'సడక్ బంద్' సందర్భంగా, టి.ఆర్.ఎస్. ఫ్లోర్ లీడర్‌ని, తెలంగాణా ఉద్యమం నిర్వహిస్తున్న జె.ఏ.సి., నాయకులను అరెస్టు చేయడం ఈ శాసనసభ మర్యాదలను భంగపరచినట్లు గానే ఔతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రాజకీయ పార్టీల వారైనా ప్రజా సమస్యలపై రాస్తారోకోలు, ధర్నాలు చేయడం సహజం. కానీ, శాసనసభ జరుగుతున్న సమయంలో శాసన సభ్యులపై అక్రమ కేసులు పెట్టి, ఇరికించి అరెస్ట్ చేయడం మనం ఇంత వరకు చూడలేదు. సడక్ బంద్ చేయుటకు గల కారణాలేంటన్న విషయాన్ని ఈ సభ ఒక పర్యాయం ఆలోచించాలి. హోం శాఖ మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్‌ని సభలో ఇచ్చారు. కానీ ఆ స్టేట్‌మెంట్ చాలా అంశాలను సభ దృష్టికి తేలేదు. వాటిని సభ దృష్టికి తేవాల్సిన బాధ్యత మాపై ఉంది. వారు 1422 మందిని ప్రివెంటీవ్‌గా అరెస్ట్ చేసినట్లు చెప్పిన మాట వాస్తవం. కానీ ఆ అరెస్టులే కాకుండా, అర్ధ రాత్రి పూట వారి ఇళ్లపై పడి, గత రెండు రోజులుగా గ్రామాల్లో ఎమర్జెన్సీని తలపించేలా భయానక వాతావరణాన్ని పోలీసు యంత్రాంగం సృష్టించి, వేల మందిని పోలీసు స్టేషన్‌కి రాత్రి పూట పిలిపించిన వైనాన్ని వారు స్టేట్‌మెంట్‌లో చెప్పలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో 180 కి.మీ.లు ఉన్న జాతీయ రహదారికి అటు, ఇటు ఐదు కి.మీ., దూరంలో ఉన్న గ్రామాల ప్రజలను అడిగితే తెలుస్తుంది. సడక్‌బంద్‌కి వెళుతుంటే గ్రామాల్లోని వృద్ధులు 'ఎమర్జెన్సీ' వస్తోందా ఏమిటి అని వారు మమ్మల్ని చూసి కామెంట్ చేయడం నిజంగా బాధాకరం. ఈ విషయాలను మంత్రి గారు సభ దృష్టికి తీసుకురాకపోవడం నిజంగా బాధాకరం. రాజేందర్ గార్ని, కోదండరామ్ గార్ని తొమ్మిది గంటలకు అరెస్ట్ చేశారు. 12 గంటల ప్రాంతంలో ధ్వంసం జరిగింది. ఈ సంఘటన ఎక్కడ జరిగిందో అక్కడ శాసనసభ్యులు కానీ, ఉద్యమ నాయకులు గానీ లేరన్న విషయాన్ని మీడియా ద్వారా టీవీల్లో చూశాం. అయినప్పటికీ, ప్రాపర్టీ డిస్ట్రక్షన్ కేసులు పెట్టడం చాలా దారుణం. ఇది చట్టాన్ని అతిక్రమించడమే అవుతుంది. ఇది సభా మర్యాదను భంగపరచిట్లే అవుతుంది. అందుకే అన్ని ప్రాంతాల వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాజేందర్ గార్ని బయట వ్యక్తిగా చూడవద్దు. మన కుటుంబ సభ్యుడిగా చూసి ఆయన గౌరవానికి భంగం వాటిల్లేలా చేసిన వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి గారు మొన్న ఇదే సభలో మాట్లాడుతూ, తెలంగాణాపై తీర్మానం సభలో పెడితే వీగిపోతుందని అన్నారు. నేను వారిని కోరేదేమంటే, ఆ తీర్మానాన్ని సభలో పెట్టండి. తీర్మానం వీగిపోతుందా, లేదా అన్నది సభలోనే తేల్చుకొందాం. మధ్య ప్రదేశ్‌లో ఉద్యమం వచ్చినప్పుడు మధ్య ప్రదేశ్ శాసన సభ తీర్మానాన్ని చేసి కేంద్రానికి పంపింది. అలాగే బీహార్‌లో కూడా ఉద్యమాలు జరుగుతున్నప్పుడు తీర్మానాన్ని చేసి కేంద్రానికి పంపారు. ఇలాగే ఈ సమస్యను అపరిష్కృతంగా ఉంచాల్సిన హక్కు మనకు లేదు. ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. 40 శాతం మంది ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో ఉన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి ఈ శాసనసభ తప్పకుండా వారికి బాసటగా ఉండాలి. వారి సమస్యల విషయమై ఇక్కడ ప్రస్తావన చేయరా? వారి బాధలను ఒక్కసారైనా ఇక్కడ చర్చకు తీసుకురారా? ఈ అన్ని అంశాలపై సభ దృష్టి పెట్టాలని కోరుతూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, నేను ఈ ప్రకటనకు సంబంధించినంత వరకే నేను పరిమితమౌతాను. హోం శాఖ మంత్రి గారు చేసిన ప్రకటనలో ఎనిమిది పేరాలు ఉన్నాయి. దాంట్లో ఒకటి నుండి ఐదు పేరాలు మరియు ఏడు, ఎనిమిదవ పేరాల వల్ల ఇబ్బంది లేదు. కానీ, ఆరవ పేరా అంతా కూడా అస్పష్టంగా గందరగోళంగా ఉంది. ఇద్దరు శాసనసభ్యులను, వారు కాక మరో ఆరుగుర్ని మళ్లీ అరెస్టు చేశామన్నారు. వారిని

ఏ ఛార్జెస్‌పై అరెస్టు చేశారు. వారు వ్యక్తిగతంగా హింసకు పాల్పడ్డారా? రాళ్లు రువ్వడం గానీ, గాయపరచడంలో గానీ లేదా హింసని ప్రేరేపించారా? సడక్ బంద్‌కి పిలుపు ఇచ్చారు. కాబట్టి, ఆ కారణంగా ఈ రకమైన సమస్యలు వస్తాయి కాబట్టి వారిని బాధ్యులుగా చేసి, వారిపై ఈ రకమైన ఛార్జెస్ ఫ్రేమ్ చేశారా? నిర్దిష్టంగా ఏ ఛార్జెస్ ఫ్రేమ్ చేశారు.

మ.12.40

రెండవది..... వారు హింసలో పాల్గొన లేదు. హింసను ప్రేరేపించలేదు కేవలం సడక్ బంద్ కాల్ ఇచ్చారన్నట్లయితే వారి మీదనే ఎందుకు ఈ చర్య తీసుకోవాలి? ఒక్క రాజేందర్ గారు, జూపల్లి కృష్ణా రావు గారు మాత్రమేనా ఈ కాల్ ఇచ్చింది? ఈ సభలో కాని, లేదా శాసన మండలిలో కాని వున్న 17 మంది సభ్యులు సడక్ బంద్‌లో పాల్గొన్నారని చెబుతున్నారు. మరి వారు ఈ బంద్ కాల్ ఇవ్వలేదా? కేవలం ఈ ఇద్దరినే అరెస్ట్ చేయటమేమిటి? సభ బయట వున్న వారు కూడా బంద్ కాల్ ఇచ్చి ఇందులో పాల్గొన్నారు. వారిద్దరిని మాత్రమే అరెస్ట్ చేయటానికి ప్రత్యేకంగా కారణమేమిటి? విపక్ష ఎందుకు చూపుతున్నారు? చట్టాన్ని అందరిపట్లా సమానంగా వర్తింప చేయాలి కదా? ఒకే రకమైన తప్పు చేస్తే మీ మీద ఒక చట్టం, నా మీద ఒక చట్టం ఉపయోగిస్తారా? చట్టబద్ధమైన పాలన వుందా లేదా? ఏ రకమైన కారణాలతో వారి మీద చర్య తీసుకుంటున్నారు? మీరేం చేస్తున్నారు? కారణాలు చెప్పాలి కదా? ప్రభుత్వం ఈ రోజు ఈ సభలో ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మీరే మళ్లీ ఏడవ పేరాలో అన్నారు. ఏమంటే..... 1422 మందిని అరెస్ట్ చేసినప్పటికీ , వారు చేసిన సడక్ బంద్ కార్యక్రమం రాజ్యాంగ విరుద్ధమైనప్పటికీ, చట్ట విరుద్ధమైనప్పటికీ మేం చాలా సంయమనం పాటించి వారి మీద ఏ కేసులూ పెట్టలేదంటూనే మళ్లీ వాళ్లమీద కేసులు ఎలా పెడతారు? ప్రభుత్వానికి ఒక విధాన ముందా? స్పష్టత వుందా?

అధ్యక్షా, నాలుగవది..... హోం మంత్రి గారు ఒక ప్రార్థనా మందిరానికి సంబంధించిన హిందూ ముస్లిం తగాదా గురించి, అక్కడ ఏర్పడిన ఉద్రేక వాతావరణం గురించి కూడా ఆ స్టేట్‌మెంటులో చేర్చారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా ఈ మతం, ఆ మతం అన్న తేడా లేకుండా హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, యూదులు ఎవరైనా కావచ్చు. ఆయా మతాలకు సంబంధించిన ప్రార్థనా మందిరాల విషయంలో స్పష్టంగా, నిర్దిష్టంగా ఇదిగో ఈ విధానాలు ఖచ్చితంగా పాటించాలని ప్రకటించే ఏర్పాటు చేస్తారా? ఉదాహరణకు ఈ మతం ఆ మతం అన్న తేడా లేకుండా అన్ని మతాల వారు ఖచ్చితంగా చాలా ప్రార్థనా మందిరాలలో రాత్రి పగలు అన్న తేడా లేకుండా అసందర్భంగా ఒక నిర్దిష్ట సమయం అంటూ లేకుండా ఇతరులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యం చేస్తున్నారు. అది వాస్తవం. అట్లాగే ఆ మతం, ఈ మతం అన్న తేడాలు లేకుండా ప్రార్థనా మందిరాల కట్టడం పేరుతో రోడ్లను అడ్డుకుంటున్నారు. ఆ మతం ఈ మతం అన్న తేడా లేకుండా, ఎలాంటి విపక్ష లేకుండా ఏ ప్రార్థనా మందిరాలలో అయినా సరే అసందర్భంగా ఇతరులకు అసౌకర్యం కలిగిస్తున్న ధ్వని కాలుష్యాలను, రోడ్లను అడ్డుకుంటున్న ప్రార్థనా మందిరాలకు సంబంధించిన కట్టడాలను అనుమతించం అనే పద్ధతిలో ఒక స్పష్టమైన ప్రకటన చేసి దానిని మీరు ఖచ్చితంగా పాటిస్తారా? లేక కేసుల వారీగా స్థానిక పరిస్థితులను బట్టి, సందర్భాలను బట్టి, మాకు పడే ఓట్లను బట్టి ఎక్కడికక్కడ నిర్ణయాలు తీసుకుంటామని ఆర్బిట్రరీగా చెప్పిన పరిస్థితి కొనసాగుతుందా?

ఐదవది మరియు చివరిది..... గౌరవ సభ్యులు మన రికార్డుల కెళ్లే విధంగా ఒక తీవ్రమైన ఆరోపణ చేశారు. అదే మంటే అనంతపురం జిల్లాలో ఒక ప్రిన్సిపల్ ఒక విద్యార్థినిపై అత్యాచారం చేస్తే ఇంతవరకు అతనిపై చర్యలు లేవని. ఇది వాస్తవమా కాదా? వ్తావం అయితే అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో వాస్తవం చెప్పండి. ఇప్పడైనా అతనిపై తప్పకుండా చర్యలు తీసుకుంటారా? ఒక వేళ అది వాస్తవం కాకపోతే దానిని మౌనంగా

సహించకూడదు. ఇంత తీవ్రమైన ఆరోపణ అసెంబ్లీ రికార్డులలోకి వెళ్లాక దానిపై చర్చ జరగకపోతే, సభకు ఆ వివరాలు తెలియకపోతే ప్రజలకు ఈ సభ మీద విశ్వాసం పోతుంది. కాబట్టి నేను చెప్పిన పై ఐదు అంశాలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, నిన్నటి సడక్‌బంద్ సందర్భంగా కొంత మందిని అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టారు. ముఖ్యంగా ఈ సడక్‌బంద్ గానీ, తెలంగాణ బంద్ గానీ, సీమాంధ్ర బంద్ గానీ, సకల జనుల సమ్మె గానీ, రోజూ జరుగుతున్న మన బంద్ గానీ, ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి సార్? ప్రతి రోజూ మన శాసనసభను కూడా వాయిదాల మీద వాయిదాలు వేసుకోవడం వల్ల మన కార్యక్రమాలు కూడా బంద్ అవుతున్నాయి.

గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు రాష్ట్రంలో వారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం ముఖ్యమంత్రిగానే ఉంటే మాకెలాంటి అభ్యంతరం లేదు. ఏదైనా ఈర్ష్య ఉంటే వారి పార్టీ వారికే ఉంటుంది. మాకెలాంటి అభ్యంతరం గానీ, ఇబ్బంది గానీ లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నంత కాలం వారే ముఖ్యమంత్రిగా ఉండొచ్చు. నేను ధైర్యవంతుడిని, చాలా మొండి వ్యక్తిని అని వారే చెప్పారు. కానీ మీ ధైర్యం, మొండి పట్టుదల అన్నింటినీ కలిపి మీ పార్టీ అధినేత అయినటువంటి శ్రీమతి సోనియా గాంధీ అమ్మ వారి దగ్గర కూర్చోని, "అమ్మా తర్వగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన సమస్యపై ఏదో ఒక నిర్ణయాన్ని తేల్చిచెప్పండి" అని అడగండి. మీరు ధైర్యవంతులే కదా! ఒక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ, ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీ అయిఉండి కూడా ఒక అంశం పైన మీ పార్టీ ఏమి చేయబోతోందో, మీ పార్టీ వైఖరిని చెప్పలేనటువంటి పరిస్థితిలో మీ కాంగ్రెస్ పార్టీ ఉంటే అందుకు కారణం ఆ పార్టీనే కాదా? ఈ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతోన్న పరిణామాలకు, జరుగుతోన్న నష్టానికి, నడుస్తున్న ఉద్యమాలకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే కారణం కాదా అని అడుగుతున్నాం. ఎందుకు ఆ అంశంపై పార్టీ వైఖరిని తేల్చి చెప్పలేకపోతున్నారు? ఎందుకు ధైర్యం చేసి చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఉంది? 2014 వ సంవత్సరంలో కూడా ఇలాగే నాన్చుడు దోరణి అవలంభించి మరల అధికారంలోకి వస్తామనే భ్రమలో మీరు, మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది. రెండు పడవల మీద కాళ్లు పెట్టి మాట్లాడుతున్నారు. మరల 2014 వ సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామనే భ్రమలో ఉన్నారు. ఆ మాటలే ఎల్లప్పుడు చెబుతున్నారు. కానీ రెండు కాళ్లు విరిగిపోతాయి. మీ పార్టీ అమాంతం నష్టపోతుంది. ఒక అంశం పైన మీ పార్టీ విధానాన్ని స్పష్టంగా ప్రకటించకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుంటే ప్రజలు మాత్రం క్షమించరు.

కేంద్ర హోం శాఖామాత్యులు శ్రీ సుశీల్ కుమార్ షిండే గారు ఇటీవలే జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఒకటికి మూడుసార్లు అందరి సమక్షంలోనే తెలంగాణ అంశంపై చెప్పారు. ఏమిటంటే "ఒక నెల రోజుల గడువు ఇవ్వండి, నెల రోజుల్లో మీ రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ అనిశ్చితిని తొలగిస్తాం, తెలంగాణ సమస్యకు ఫుల్‌స్టాప్ పెడతాం, మళ్లీ మీటింగ్ అంటూ ఉండదు, మీరు ధైర్యంగా పోండి" అని చెప్పారు. ఆ మాటల్ని మేం నమ్మాం. తరువాత పరిస్థితి ఏమిటనేది అందరికీ తెలిసిందే. వారు మాట్లాడినటువంటి ఒక మాట మీద కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలబడలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. బ్రిటీష్ పాలకుల కంటే అన్యాయంగా ఇవాళ విభజించి పాలిపాలించేటటువంటి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన సాగుతోంది. మళ్లీ భగత్ సింగ్ లాంటి వాళ్లు పుట్టుకొస్తారు. బ్రిటీష్ పాలకులను తరిమికొట్టినట్టుగా మిమ్మల్ని కూడా ప్రజలు తరిమికొట్టేటటువంటి పరిస్థితి మాత్రం మళ్లీ వస్తుంది. ఇవాళ భగత్‌సింగ్ వర్ధంతి.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, రంగారెడ్డి గారు ఏం మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డి: ఈరోజున మేం అంటే మీకు బాధ అనిపించి ఉండొచ్చు. మీరు చేస్తున్నటువంటి పనులేమిటో ప్రజలకు చెప్పండి. మీరు చేస్తున్నటువంటి కార్యక్రమాలు, మీరు అనుసరిస్తున్నటువంటి విధానాలు ఏమిటనేది మీరు ఒకసారి గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పండి. ఆలోచన చేయండి. కానీ మీరు తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు, మీరు చేస్తున్నటువంటి కార్యక్రమాలు, మీరు అవకాశవాదంగా అవలంభిస్తున్నటువంటి పద్ధతి సరైందా అని ప్రజలు ఇవాళ ప్రశ్నించేటటువంటి పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. అందుకనే రాష్ట్రంలో ఈ పరిస్థితి ఏర్పడడానికి, సీమాంధ్రలో గానీ, తెలంగాణాలో గానీ అనేక ప్రజా ఉద్యమాలు నడవడానికి ఈ పాపాలన్నింటికీ కారణం కాంగ్రెస్ పార్టీ కాదా? మీరు ఎందుకు ధైర్యం చేసి, పార్టీ స్పష్టతను, నిర్ణయాన్ని, ప్రభుత్వ వైఖరిని చెప్పలేకపోతున్నారు? ఏదో ఒక విషయాన్ని, నిర్ణయాన్ని తేల్చి చెప్పలేకపోతున్నారనేది అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రిని సంప్రదించి పార్టీ నిర్ణయాన్ని చెప్పించడానికి ధైర్యం ఉండదు కానీ, ఏ పూట కాపూట అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రంలో అనిశ్చితి ఏర్పడడానికి కారణమైనది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. అదే విధంగా సడక్‌బంద్‌లకు, మన బంద్‌లకు, సభ వాయిదాలకు అన్నింటికీ కారణం కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే కాబట్టి అక్రమంగా సడక్‌బంద్ సందర్భంగా అరెస్ట్ చేసినటువంటి వారిని బేషరతుగా విడుదల చేయండి. వాళ్ల మీద నమోదు చేసినటువంటి అక్రమ కేసులను కూడా ఎత్తివేయండి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశం పైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని సత్వరమే వెల్లడించకపోతే 2014 వ సంవత్సరంలో జరుగబోయే సాధారణ ఎన్నికల్లో మీరు ఇక్కడ అక్కడకు పోలేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఎక్కడకు పోయినా గానీ జీరో పరిస్థితి వస్తుంది తప్ప మరొకటి కాదు. ఒకసారి ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేసుకోవాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, ఒక నిమిషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మాట్లాడండి చీఫ్ విప్ గారు.....

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులైన జూలకంటి రంగారెడ్డి గారు సడక్‌బంద్ విషయమై మాట్లాడి ఉంటే బాగుండేది. మమ్మల్ని తరిమి తరిమి కొడతారు, మమ్మల్ని ఎక్కడికి రాకుండా చేస్తారనేటటువంటి మాటల్ని వారు మాట్లాడారు. కానీ వారి పార్టీ నుండి కనీసం వారు ఒకరే సభలో ఉన్నారు. అది వారి మంచితనంతో గెలిచారనుకుంటున్నాను. కానీ భవిష్యత్తులో ఇట్లాగే మాట్లాడితే రంగారెడ్డి గారు సభలో లేకుండాపోతే మాకు ఇబ్బంది అవుతుంది. అందుకే చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: లేదు రంగారెడ్డి గారూ, మీరు కాంగ్రెస్ పార్టీ పేరును ప్రస్తావించారు కాబట్టి వారు సమాధానం చెప్పారు. దయచేసి మీరు కూర్చోండి. చెన్నమనేని రాజేశ్వరరావు గారు మాట్లాడండి.

శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ): అధ్యక్షా, చెన్నమనేని రాజేశ్వరరావు గారు అని మీరు సంభోదించారు. చెన్నమనేని రాజేశ్వరరావు గారు ఆరుసార్లు సభ్యుడిగా ఈ సభలో ఉన్నారు కాబట్టి మీరు ఆ విధంగా సంభోదించారని నేను భావిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చెన్నమనేని రమేష్ గారూ, మాట్లాడండి. Ramesh garu please carryon.

(అంతరాయం)

శ్రీ చెన్నమనేని రమేష్ : అధ్యక్షా, ఒక విషయం మాత్రం చాలా స్పష్టంగా అర్థమవుతోంది. వాస్తవంగా నిన్న జరిగిన సడక్‌బంద్ సంఘటనలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి సంబంధించిన నాయకులు, శాసనసభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు గానీ, శ్రీ జూపల్లి కృష్ణారావు గారు గానీ తదితరులు అరెస్టయిన విషయాన్ని సభలోని ఇతర పార్టీ నాయకులు మాట్లాడారు. అయితే ఒక విషయాన్ని నేను స్పష్టంగా చెప్పదలచాను. గౌరవ సభాపతి గారికి ఉన్నటువంటి హక్కు గురించి చెబుతాను. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు "Speaker is the custodian of the House". గౌరవ సభాపతి గారికి ఉన్నటువంటి ముఖ్యమైన హక్కు అధ్యక్షా. అలాంటప్పుడు ఏ శాసనసభ్యుడికి ఏమి జరిగినా గానీ గౌరవ సభాపతి గారు తమ హక్కును ఉపయోగించి, ఆ శాసనసభ్యుడికి జరిగినటువంటి అన్యాయాన్ని నిలదీసి, అతడికి న్యాయం చేయుట కొరకు విచారణ చేయించే హక్కు గౌరవ సభాపతిగా మీకు ఉంది. ఖచ్చితంగా మీరు హౌస్ కమిటీ ద్వారా గానీ లేకపోతే హోం మంత్రి గారిని ఆదేశించి స్వతరమే ప్రత్యేకంగా విచారణ చేసి అక్రమ అరెస్ట్‌కు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. శాసనసభ జరుగుతున్నప్పుడు శాసనసభ్యులను అరెస్ట్ చేయడం అన్యాయం. శాసనసభ్యులను కాపాడాల్సిన బాధ్యత గౌరవ సభాపతికి ఉంది. ఆ విషయంలో నిజంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా శాసనసభ్యులకు న్యాయం చేయాలనే ఇంట్రెస్ట్ ఉన్నట్లైతే, వారు కూడా గౌరవ సభాపతి గారికి అధికారం ఇవ్వొచ్చు.

అధ్యక్షా, మేమేమో బాధతో మాట్లాడుతున్నాం కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారేమో సభలో నవ్వుతున్నారు. నవ్వొచ్చు గానీ .....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రమేష్ గారు ఒక నిమిషం కూర్చోండి. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

మ.12.50

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : రమేష్‌గారూ, ఒక్క నిమిషము. నన్ను స్పీకర్‌గారికి హక్కులు ఇవ్వమంటే నాకు ఆ అధికారం లేదు, స్పీకర్‌కు రాజ్యాంగం ఆ హక్కులు ఇచ్చిందని, నన్ను అధికారం ఇవ్వమంటే నాకు ఆ అధికారం లేదని నవ్వుతున్నాను. రాజ్యాంగం ప్రకారం వారికి ఉన్న హక్కులు వారికి ఉన్నాయి, ప్రభుత్వానికి ఉన్న హక్కులు ప్రభుత్వానికి ఉన్నాయి.

శ్రీ సిహెచ్. రమేష్ : నేను ముఖ్యమంత్రిగారిని ఎందుకు అన్నానంటే, దీనికి ముఖ్యమంత్రిగారు సమ్మతించాలని, మీరు ఆ సత్యం తెలుసుకోవాలని అన్నాను. మీ పార్టీ వారు, మీరు కూడా స్పందించాలని అన్నాను. స్పీకర్‌గారికి ఉన్న బ్రహ్మాండమైన హక్కు. వారు హౌస్‌కు కస్టోడియన్. సభ జరిగేటప్పుడు ఒక సభ్యునికి అన్యాయం జరిగితే ఎంక్వైరీకి ఆర్డర్ ఇచ్చే హక్కు వారికి ఉంది. దయచేసి మీరు కూడా ఆ సత్యాన్ని

తెలుసుకోదలచుకుంటే మీరు కూడా సహకరించాలని చెబుతున్నాను. ఆ హక్కును ఉపయోగించుకొని వెంటనే ఎంక్వైరీకి ఆర్డర్ ఇవ్వమని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ షేక్ మస్తాన్ వలీ (గుంటూరు–ఈస్ట్)ః సడక్‌బంద్‌లో జరిగిన సంఘటనల గురించి సభలో అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్ తమ తమ అభిప్రాయాలను చెప్పడం జరిగింది. రాజకీయ నాయకులు బయట మాట్లాడేటటువంటి సమయంలో రాజకీయ పక్షాలు తమ తమ సిద్ధాంతాలను తమ తమ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడం కోసం ఒక్కొక్కసారి వారిని రెచ్చగొట్టే విధంగా లేక వారిని మానసికంగా తయారుచేయడం కోసం అనేక రకాల ఆలోచనలను చేస్తూంటాము. అయితే మనమంతా ఇక్కడ ప్రజాప్రతినిధులుగా ప్రజలను ప్రభావితం చేయడం కోసం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు చేయాలనే గంపెడంత ఆశతో మనందరం ఇక్కడకు వచ్చే ప్రయత్నం చేస్తాము.

హోమ్ మినిస్టర్‌గారు సడక్ బంద్‌కు సంబంధించి సభలో స్టేట్‌మెంట్ చేసిన తరువాత, 'మీరు గుండెల మీద చేయి వేసి మాట్లాడండి ' అని హరీష్‌రావు గారు చెప్పే ప్రయత్నాన్ని నేను ఖండిస్తున్నాను. ఆ విధంగా మాట్లాడిన పెద్దలు కూడా గుండెల మీద చేయి వేసుకోవాలి. ఎందుకంటే ఒక ప్రత్యేక వాదం కోసం ప్రయత్నం చేసిన పెద్దలు ఈ గౌరవసభలో మంత్రులుగా, అనేక బాధ్యతాయుతమైన పదవులలో పని చేసిన వ్యక్తులే ఉన్నారు. ఆ పెద్దలు ఉన్నప్పుడు ఈ వాదానికి తగు బలం చేకూర్చే విధంగా మాట్లాడారా అనే విషయాన్ని కూడా గౌరవసభ్యులు గుండెల మీద చేయి వేసుకొని చెప్పవలసిన అవసరం ఉంది. ఆ రోజులలో మంత్రులుగా ఉండి చిన్న రాష్ట్రాలుగా ఉంటే అభివృద్ధి జరగదు, అభివృద్ధి జరగకపోతే ప్రజలు ముందుకుపోరని పదే పదే చెప్పిన మంత్రులు కూడా ఈ సభలో ఉన్న పరిస్థితిని కేవలం రాజకీయ లబ్ధి పొందడం కోసమేనని తెలియచేస్తున్నాను.

మా కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదంతో పేద, బడుగు, బలహీన వర్గాలకు, ఎస్‌సిలకు, దళితులకు, మైనారిటీలకు, బిసిలకు ఒక రకమైన ధైర్యాన్ని ఇవ్వాలనే ఆలోచనతో పుట్టిన పార్టీ. ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి పుట్టిన పార్టీ అని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను . ఏ మంత్రి అయినా ప్రజాప్రతినిధి అయినా చట్టాన్ని తన చేతులలోకి తీసుకోకూడదన్న విషయాన్ని మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు, గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ రోజు మహారాష్ట్రలో గౌరవ ప్రజాప్రతినిధులు చట్టాన్ని తమ చేతులలోకి తీసుకుంటే, అక్కడున్న పోలీసులే అరెస్ట్ చేసిన పరిస్థితి ఏర్పడింది. ఆ సందర్భంగా స్పీకర్‌గారు వారిని సంవత్సరంపాటు సస్పెండ్ చేసిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు ఎక్కడైనా తప్పులు చేస్తే, చట్టాన్ని తమ చేతులలోకి తీసుకుంటే తప్పకుండా అటువంటి పరిస్థితులు జరుగుతాయని ఈ సందర్భంగా మీ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

వారు సిబిఐ గురించి మాట్లాడడం జరిగింది. కొన్ని రాజకీయ సంఘటనలు మాకు జరిగితే సిబిఐ కాంగ్రెస్ పార్టీ సంస్థ అని అంటారు. చట్టం స్వయం ప్రతిపత్తితో వ్యవహరిస్తే అది కాంగ్రెస్ పార్టీ ఏజంట్ అని చెప్పే పరిస్థితి ఏర్పడింది.

అక్బరుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కమ్యునల్ పార్టీ అని అన్నారు.

صاحب! ہمارے اکبرالدین اویسی صاحب بات کرتے وقت کانگریس پارٹی کو ایک communal force کے طور پر بتانے کی کوشش کررہے تھے۔ میں ان سے کہنا چاہتا ہوں کہ اس ہندوستان کو آزادی ملنے سے پہلے بھی اور آزادی ملنے کے بعد بھی کانگریس پارٹی کے علاوہ کوئی بھی پارٹی نے secular fabric اور فرقہ وارانہ ہم آہنگی کے لئے کام نہیں کیا ہے۔ آج بھی یہاں اسمبلی میں senior MLAs موجود ہیں۔ آپ کو پتہ ہے کہ ٹی ڈی پی حکومت میں اقلیتی بہبود کے لئے کتنا بجٹ تھا، صرف چالیس کروڑ روپے بجٹ تھا۔ پورے آندھرا پردیش کے مسلمانوں کو توجہ دلانے کے لئے صرف چالیس کروڑ روپئے کا بجٹ دیا جاتا تھا۔ چالیس کروڑ سے بڑھا کر 1,027 کروڑ تک لے جانے کی کوشش اگر کسی نے کی ہے تو وہ ہمارے وزیراعلیٰ، کرن کمار ریڈی صاحب نے کیا ہے، کانگریس حکومت نے کیا ہے۔ جو ضروری بات میں کہنا چاہتا ہوں، وہ یہ ہے کہ مسلمانوں کو چار فیصد تحفظات کانگریس حکومت نے دیا ہے۔ تحفظات پر اسٹے لگانے کے باوجود بھی آج کی کانگریس حکومت کے وزیراعلیٰ نے سپریم کورٹ میں رٹ پیٹشن ڈال کر آنے والے دس سالوں تک مسلمانوں کے لئے چار فیصد تحفظات کو برقرار رکھنے کی کوشش کی ہے۔ صاحب! کانگریس پارٹی کبھی بھی فرقہ پرست طاقتوں کے ساتھ کام نہیں کرتی، کبھی بھی غلط سیاست نہیں کرتی۔ کانگریس پارٹی فرقہ پرست طاقتوں سے ڈرنے والی نہیں ہے۔ ہندو، مسلم، سکھ، عیسائی، سب بھائی چارے کے ساتھ رہیں، کانگریس پارٹی ان اصولوں پر چلتی ہے۔ صاحب! اکبر صاحب کو جو گرفتار کیا گیا تھا، میں آپ کے ذریعہ اس بارے میں کہنا چاہتا ہوں کہ کئی لوگوں نے اس سلسلہ میں petition ڈالا تھا، petitions اور ایکٹ کے تحت کورٹ نے ایکشن لیا ہے، کانگریس حکومت کا اس میں کوئی لینا دینا نہیں ہے۔ صاحب! کانگریس پارٹی اس ہندوستان میں ہمیشہ صحیح اصولوں کی بنیاد پر چلنے والی پارٹی ہے، اقتدار کے پیچھے کبھی بھاگنے والی پارٹی نہیں ہے، چاہے وہ اقتدار میں رہے یا نہ رہے۔ جس پارٹی کے لوگوں نے ہندوستان میں کئی قربانیاں دی ہیں، وہ صرف کانگریس پارٹی کے لوگ ہیں۔ صاحب! میں آپ کے ذریعہ ہوم منسٹر سے گزارش کرتا ہوں کہ انت پور میں جو واقعہ ہوا، اس کی جلد سے جلد تحقیقات کریں اور اس مسلم بچی کو تحفظ فراہم کریں۔ اسی طرح مومن پیٹ کا مسجد مندر کا جو واقعہ ہے، میں امید کرتا ہوں کہ اس میں بھی جلد سے جلد تحقیقات کرکے بھائی چارے کا ماحول فراہم کیا جائے گا۔ میں ایک بار پھر آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ کانگریس پارٹی کبھی بھی اقتدار کے پیچھے بھاگنے والی نہیں ہے، لوگوں کی بھلائی کے لئے، بھائی چارے کے لئے، صحیح اصولوں پر چلنے والی پارٹی ہے، اور ہمیشہ اسی طرح کام کرتی رہے گی۔ ان ہی الفاظ کے ساتھ میں اپنی بات ختم کرتا ہوں۔ خدا حافظ۔

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల): ఆయన అసంబద్ధంగా మాట్లాడుతున్నాడు.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, సడక్ బంద్ మీద మాట్లాడమనండి.

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ: ఇష్యూ ఏమిటి అధ్యక్షా?

మ.1.00

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, మా దగ్గర ఉర్దూలో ఒక సామెత ఉంది.

سو چوہے کھا کر بلی حج کو جا کر آئی

మస్తాన్ వలీ గారికి తెలుసు. వంద ఎలుకలను తిని, ఆ పాపం కడుక్కోడానికి పాదయాత్ర చేస్తూ హజ్‌కి వెళ్లిందంట పిల్లి. మస్తాన్ వలీ గారు అలా చెబుతున్నారు. నేను సబ్జెక్ట్‌కి వస్తున్నాను. ఇక్కడ అక్బరుద్దీన్ గారు ఒక మహిళకి జరిగిన సంఘటన గురించి చెప్పారు. ఆ సంఘటనను సభాముఖంగా అందరూ ఖండించవలసిందే. మైనారిటీస్, ముస్లిమ్స్, హిందూస్ అని మాట్లాడడం వల్ల అందరికీ బాధ కలుగుతుంది. నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. మేము కూడా గట్టిగా మాట్లాడతాము. వారు చెప్పిన దాంట్లో వాస్తవాలుంటే, ప్రభుత్వం వారి పేర్లను ప్రకటించమనండి. హిందూ, ముస్లిమ్ అని తీసుకురావడం భావ్యం కాదు. ఖచ్చితంగా వారి పేర్లను చెబితే బాగుంటుందని నా సలహా. మళ్లీ తెలుగుదేశం వారితో కలిసారంటున్నారు. మస్తాన్ వలీ గారికి తెలియదనుకుంటా! నాయనా, నిన్నటి దాకా మీ పక్కనే ఉన్నారు, మొన్నటి దాకా పొగిడారు. ఆ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. మీకు కూడా మంచిది కాదు.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, చర్చ అక్రమ అరెస్టులపై జరుగుతోంది. మస్తాన్ వలీ గారు కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాల గురించి చెప్పారు. మంత్రి పదవుల్లో ఉన్నప్పుడు వీళ్లకి గుర్తు రాలేదా అన్నారు. మస్తాన్ వలీ గారు పోయిన సారి అసెంబ్లీలో లేరు. రాజశేఖర రెడ్డి గారి కేబినెట్‌లో మేము మంత్రులుగా ఉన్నప్పుడు, నవంబర్ 1వ తేదీన, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాల్లో పాల్గొనాలంటే, మేము అందుకు అంగీకరించలేదు, దానికి వ్యతిరేకమమని మంత్రులుగా నిరసన తెలిపిన చరిత్ర మాకుంది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం, తెలంగాణాకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటే, మేము 12 నెలల్లోనే రాజీనామా చేసి ప్రభుత్వం నుండి బయటకి వచ్చి తెలంగాణా కోసం నిలబడ్డాము. వారు మాట్లాడుతూ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని అన్నారు. రాజకీయంగా ఉపయోగించుకున్నది మేమా మీరా? 2004 లో సోనియాగాంధీ గారు గులాబి కండువా కప్పుకున్నది రాజకీయం కోసమేనా, తెలంగాణా విషయాన్ని కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో పెట్టింది రాజకీయం కోసమేనా, రాష్ట్రపతి ప్రసంగంలో పెట్టింది రాజకీయం కోసమేనా? ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి, అన్ని పార్టీల అభిప్రాయాలు అడిగి, తన అభిప్రాయాలు చెప్పకుండా చేసింది రాజకీయం కోసమేనా? అందరి అభిప్రాయాలు అడిగారు. ఈరోజు వరకూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణా పై తన నిర్ణయాన్ని చెప్పలేదు. పూటకో మాట, గడియకొక మాట, ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నికలు అయిన తరువాత ఒక మాట. ఇదీ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయం. తెలంగాణా కోసం పుట్టిన టి.ఆర్.ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకున్న నాడు తెలంగాణాకు ఒప్పుకున్నట్లు కాదా?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, హరీష్‌రావు గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇస్తుందని చెప్పారు, మళ్లీ, కాంగ్రెస్ పార్టీ ఇంతవరకూ తన అభిప్రాయం చెప్పలేదని అన్నారు. భిన్నాభిప్రాయాలు ఏ విధంగా వస్తాయి? ఇక్కడ మన అభిప్రాయాలు తీసుకున్న తరువాత కేంద్రం నిర్ణయం తీసుకునేంతవరకూ ఓపిగ్గా ఉండాలి. ఇది చాలా సున్నితమైన, జటిలమైన అంశం. మిగతా రాష్ట్రాల విభజనప్పుడు, అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించిన తరువాత ఢిల్లీలో నిర్ణయం తీసుకొని విడిపోయాయి. ఇక్కడ భిన్న ప్రాంతాలు, భిన్నాభిప్రాయాలున్నాయి. ఇంతవరకూ రాష్ట్రాన్ని విభజించడానికి విప్ జారీ చేయలేదు. కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకునేంతవరకూ మనం వేచి చూడాలి. ఇక్కడ వివిధ ప్రాంతాలు ఉన్నాయి. మీకు ఉందో లేదో తెలియదు కాని, మా పార్టీకి మాత్రం వారు నిర్ణయం

తీసుకునేంతవరకూ వేచి చూడవలసిన అవసరం ఉంది. అదే మా పద్ధతి అని స్పష్టంగా తెలియజేస్తున్నాను. కేంద్రంలో మా పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటే, ఆ ప్రకారం మేము నడచుకుంటాము. మీరు చెప్పిన విధంగా, వేరే వాళ్లు చెప్పినట్లుగా మేము నడచుకోము. అందరి అభిప్రాయాలు తీసుకుంటాము. విశ్లేషణ చేసుకొని, రాష్ట్రానికి, ప్రజలకు ఏ విధంగా చేస్తే మేలు జరుగుతుందో నిర్ణయించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ఉంది. ఇప్పటివరకూ, తెలంగాణా ఇస్తామని, ఇవ్వమని ఎక్కడా చెప్పలేదు. కొంత మంది కొన్ని అభిప్రాయాలు చెప్పి ఉండొచ్చు. ఈ అసెంబ్లీలో ఒక రిజల్యూషన్‌ని మూవ్ చేస్తామని చెప్పాము. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అభిప్రాయాల వల్ల వెనక్కి తగ్గడం జరిగింది. సమయం వచ్చినప్పుడు వారు నిర్ణయం తీసుకుంటారు, నిర్ణయం తీసుకోవాలని మేము కేంద్రాన్ని కోరుతున్నాం. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తరువాత నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, నేను మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నాను. ఒకసారి కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇస్తుందని చెప్పారు, మరొక సారి కాంగ్రెస్ పార్టీ అభిప్రాయం చెప్పలేదని అన్నాను. టి.ఆర్.ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణా కోసం. స్వయంగా, సోనియా గాంధీ గారు, గులాంనబీ ఆజాద్ గారు గులాబి కండువా కప్పుకున్న నాడే తెలంగాణా ఇస్తామని చెప్పారు. ఆనాడు గులాంనబి ఆజాద్ గారు కె.సి.ఆర్ ఇంటికి వచ్చి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తే తెలంగాణా ఇస్తామని చెప్పారు. నేను ఆ చర్చల్లో ఉన్నాను. తరువాత ఢిల్లీకి రమ్మని ఆహ్వానిస్తే నేను వెళ్లాను. ప్రణబ్‌ముఖర్జీ గారు, కె.సి.ఆర్ గారు, నరేంద్ర గారు, మజీ పార్లమెంట్ సభ్యులు ఆర్. సురేందర్ రెడ్డి గారు మేమంతా హిమాచల్ భవన్‌కి వెళ్లాము. కె.సి.ఆర్ గారు, ఖచ్చితంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందంటే, ప్రణబ్ ముఖర్జీ గారు ఒక మాట అన్నారు. దురదృష్టం, కొన్ని సమస్యలు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయి, చంద్రశేఖర్ గారూ, మీరన్నట్లు, కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే, మీరు మా ఇంట్లో కూర్చొని ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని తీసుకొని వెళ్లండి, ఇది న్యాయమైన సమస్య, పరిష్కరించవలసిన సమస్య అని అన్నారు. నేను ఆ డిస్కషన్‌లో ఉన్నాను. 2004 కంటే ముందు, తెలంగాణా రాష్ట్రం ఇస్తామని నమ్మించిన మాట వాస్తవం. తెలంగాణా కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు ఢిల్లీకి వెళ్లి తెలంగాణా కావాలని అడిగిన మాట వాస్తవం. మొన్న ఆల్‌పార్టీ మీటింగ్‌లో అందరి అభిప్రాయాలు అడిగి కాంగ్రెస్ పార్టీ తమ అభిప్రాయాలు చెప్పలేదు. నేను చెప్పిన దాంట్లో తప్పు లేదు ముఖ్యమంత్రి గారూ. మీరే కన్‌ఫ్యూజ్ అవుతున్నారు, ఈ సభను కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. మ్యుఖమంత్రి గారు ఇంకొక మాట అన్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కారమవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సమస్య మా చేతుల్లో లేదని అన్నారు. మీ మాటల్లో చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే ఈ సభలో ఒక తీర్మానం చేద్దాం. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేయడానికి మీకు అభ్యంతరం ఏమిటి?

మ.1.10

ఎందుకు వెనక్కు పోతున్నారు? ప్రతి రోజూ మేం వాయిదా తీర్మానం ఇచ్చి ప్రతి రోజూ సభలో ఎందుకు ఉంటున్నామంటే శాసనసభలో ఒక తీర్మానం చేద్దామనే కదా! దాని మీద ముఖ్యమంత్రి గారు ఎందుకు వెనక్కు పోతున్నారు? ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ తెలంగాణ ఇస్తామని ఎక్కడా చెప్పలేదన్నారు. లోక్‌పాల్ బిల్లు విషయంలో పార్లమెంట్‌లో ఇదే కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా చెప్పిందేమంటే, పార్లమెంటే సుప్రీం అని చెప్పారు. పార్లమెంట్‌లో చెప్పిందే వేదం, అదే సుప్రీం అని చెప్పారు. డిసెంబర్ 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని చెప్పింది కూడా పార్లమెంట్‌లోనే. ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోక్‌సభలో చెప్పింది, రాజ్యసభలో కూడా చెప్పింది. లోక్‌పాల్ బిల్లు విషయంలో పార్లమెంట్ సుప్రీం అయితే తెలంగాణ మీద సుప్రీం కాదా? పార్లమెంట్‌లో చెప్పిందే అమలు చేయమని మేం రోడ్డు మీదకు ఎక్కాం. ఇవాళ మా పార్టీ సభ్యుల మీద కేసులు ఎందుకు పెట్టారని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, అప్పుడు నరేంద్ర గారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే రెండో ఎస్సార్సీ వస్తుంది అని చెప్పారు. అపుడు ఎందుకు సంతకం పెట్టారు? ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని ఎక్కడ చెప్పారు? వారి ప్రైవేట్ సంభాషణల్లో చెప్పారేమో నాకైతే తెలియదు. అక్కడ హాజరైన నరేంద్ర గారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే రెండో ఎస్సార్సీ వేస్తుందని అంగీకరించి సంతకం పెట్టిన మాట వాస్తవం కాదా? ఆ విషయాన్ని పబ్లిక్‌గా ప్రతి చోటకూడా చూపించడం జరిగింది, ఈ సభలో కూడా నరేంద్ర గారు టిఆర్ఎస్ పార్టీ పక్షాన సంతకం చేసిన ఆ అంగీకార పత్రాన్ని చూపించడం జరిగింది. అప్పుడు రెండో ఎస్సార్సీ వేయడానికి కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంది. ఇపుడు కూడా ఏమి నిర్ణయం తీసుకుంటారో, త్వరగా తీసుకోండని నేను కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా పార్టీకి రెండు ప్రాంతాలలో ప్రాతినిధ్యం ఉంది, మీకు ఒక ప్రాంతంలోనే ప్రాతినిధ్యం ఉంది. అందుకని మీరు నిర్ణయం తీసుకోవచ్చు. మాకు ఇరు ప్రాంతాల్లో ప్రాతినిధ్యం ఉంది. ఈ రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా రాష్ట్రం విషయంలో తీసుకున్న నిర్ణయ ప్రభావం పడుతుంది. దేశంలోని చాలా రాష్ట్రాలలో మా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ఇక్కడ తీసుకున్న నిర్ణయం ప్రభావం అక్కడ కూడా ఉంటుంది కాబట్టి చాలా జాగ్రత్తగా కేంద్రం నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముండడంతో కేంద్రం ఆలోచన చేస్తున్నది. ఎక్కడైనా కానీ నేను దయచేసి కోరేది ఒకటే. కేంద్రం నిర్ణయం తీసుకొనేంతవరకు మనం వేచి చూడాల్సిన అవసరముంది.

(అంతరాయం)

ఇప్పటివరకు నేను చెబుతున్నది కూడా అదే. కేంద్రం నిర్ణయం తొందరగా తీసుకోవాలనే మేం కూడా కోరుతున్నాం.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కండువా వేసుకొన్నారని వ్యాఖ్యానించారు)

కండువా వేసుకొన్నారని అన్నారు. మీరు కూడా గెలిచిన రోజున కాంగ్రెస్ కండువా వేసుకున్నారు, అది మరచిపోవద్దు. తెలంగాణలో 2004లో మీరు పోటీ చేసిన చాలా స్థానాలలో ఓడిపోయారు. మేం ఎక్కువ గెలిచాం. ఆ విషయం మరచిపోవద్దు. మొన్న కూడా తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేసినపుడు ఆ పార్టీయే ఎక్కువ గెలిచింది, మీరు చాలా సీట్లలో ఓడిపోయారు. దయచేసి ఈ విషయం మరచిపోవద్దు. దయచేసి ఈ అంశాన్ని ఇంతటితో వదలి, కేంద్రం నుంచి నిర్ణయం వచ్చేంతవరకు మనం వేచి చూద్దాం. దేశంలో కొత్తగా రాష్ట్రాలు ఏర్పాటైన తరవాత ఏ రాష్ట్రం కూడా శాసనసభలో తీర్మానం ఆమోదించకుండా ఏర్పాటు కాలేదు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం పాసైన తరవాతనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఇంకా చాలా రాష్ట్రాల ఏర్పాటుకై చాలా రాష్ట్రాలలో తీర్మానాలు ఆమోదించి ఉన్నాయి. ఇక్కడ కూడా మనం నిర్ణయం తీసుకున్న తర్వాతనే మనం ఈ సభలో తీర్మానం పెట్టాల్సిన అవసరం వచ్చినపుడు కచ్చితంగా కేంద్ర ప్రభుత్వ సలహా తీసుకొని చేయడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అక్బరుద్దీన్ గారూ, మాట్లాడండి.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir,

(శ్రీ కె.తారక రామారావు, శ్రీ జోగి రామన్న, శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి, డా.టి.రాజయ్య, శ్రీ గంపా గోవర్ధన్, శ్రీ దాస్యం వినయభాస్కర్ పోడియం వద్దకు వెళ్లారు)

MR. DY.SPEAKER: Please co-operate. It is not correct. Please go back to up seats.

(పోడియం వద్ద అంతరాయం)

మిగతా పార్టీల సభ్యులు కూడా మాట్లాడాలి కదా! Akbaruddin Owaisi is talking about a Muslim girl. It is very important. Please go back to your seats.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TRS PARTY)

Please, you have to co-operate. I request you to please co-operate. Let Akbaruddin Owaisi complete then I will give you the mike.

(INTERRUPTIONS)

మీకు అంతకంటె ఎక్కువ సమయం ఇచ్చాను. మీరు అడిగినదానికి ముఖ్యమంత్రి గారు సభా నాయకుడిగా సమాధానం ఇచ్చారు. మీరు సంతృప్తి పడాలి.

(INTERRUPTIONS)

They have been cooperating with you. Please allow the House to run. You have to co-operate with me to run the House. Please resume your seats. Go back to your seats.

(INTERRUPTIONS)

Akbaruddin Owaisi is talking about a Muslim girl. After all, she is the daughter of this country. Please go back to your seats.

(INTERRUPTIONS)

I will give you. Let him complete. After all, they are cooperating with you.

(INTERRUPTIONS)

I will give you. Please go back to your seats.

శ్రీ కె.తారక రామారావుః (పోడియం వద్ద నిలబడి) అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఒప్పుకున్నారు సార్. He named our party. ఒవైసీ గారు సహకరిస్తారు, మేం వారిని కోరతాం.

MR. DY.SPEAKER: I will give you. Let him complete. వారు మాట్లాడిన తరవాత మీకు అవకాశం ఇస్తాను.

(జై తెలంగాణ, జై జై తెలంగాణ అని తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు నినాదాలు చేశారు)

I will give you. Please cooperate. Please go back.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తిరిగి తమ సీట్లకు వెళ్లారు)

ఇప్పటికే మీకు చాలా సమయం ఇచ్చాను. హరీశ్ రావు గారూ, మాట్లాడండి.

శ్రీ టి.హరీశ్ రావుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మా పార్టీ మీద డైరెక్ట్‌గా ఆరోపణ చేసినపుడు మేం వివరణ ఇవ్వాలి కదా! విషయం తప్పుదోవ పట్టకూడదు. ఇది చాలా సంక్లిష్టమైన సమస్య, మా పార్టీ రెండు ప్రాంతాల్లో ఉన్నది, దేశమంతా చూసి, దేశ పరిస్థితులను అంచనా వేసి నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు. టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నప్పుడు తెలియదా? ఆ రోజు మీకు సోయి ఎక్కడకు పోయింది? ఓట్లు కావాలంటే, సీట్లు కావాలంటే టిఆర్ఎస్ కావాలి, నిర్ణయం తీసుకోవాలంటే రాష్ట్ర పరిస్థితులు, దేశ పరిస్థితులు, అంతర్జాతీయ పరిస్థితులా? ఇది కరెక్ట్ కాదు. మీరు ఆనాడు తెలంగాణ కోసం మీ శాసనసభ్యులు ఢిల్లీకి వెళ్లిననాడు నిర్ణయం తీసుకున్నారా? టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటూ నిర్ణయం తీసుకున్నారా? కానీ సీట్లు, ఓట్లు కావాలంటే అపుడొక విధానం, ఓట్లు, సీట్లు వచ్చిన తరవాత ఒక విధానం అంటే అవకాశవాదం అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. వేచి చూడాలి, వేచి చూడాలని అంటున్నారు. ఎంత కాలం వేచి చూడాలి? ఇప్పటికే వెయ్యి మంది ప్రాణాలు పోయాయి. ఇంకా మీ పార్టీ ఎంత మందిని బలీ తీసుకుంటుంది? నిన్న కూడా కొప్పుల వాసు అనే యువకుడు చనిపోయాడు. దయచేసి ఇంకా మరిన్ని ఆత్మహత్యలు జరగక ముందే నిర్ణయం తీసుకోండి. ఇంకా ఆలస్యం చేయడం మంచిది కాదు. ఇంత మంది యువకులు తమ ప్రాణాలు తీసుకుంటుంటే ఆ బాధ్యత ఎవరిది? నేను ఈ సభకు ఒకటి విన్నవిస్తున్నాను. ఇప్పటివరకు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కొరకు చనిపోయినవారికి సంతాపం తెలుపుదాం, ఇంకా చనిపోవద్దని సభ నుంచి అప్పీల్ చేద్దామంటే అందుకోసం సభలో అవకాశం దొరకని పరిస్థితి. దయచేసి ప్రభుత్వాన్ని నేను కోరేదొకటే. ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దాం. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరదాం.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రెండో ఎస్సార్సీ గురించి చెప్పారు. ఆరోజు రెండో ఎస్సార్సీ ప్రస్తావన వచ్చినపుడు ఆనాటి పిసిసి అధ్యక్షులు శ్రీ డి.శ్రీనివాస్ గారు, కెసిఆర్ గారు డి.శ్రీనివాస్ గారి ఇంట్లోనే సంయుక్త సమావేశం జరిపి స్పష్టమైన ప్రకటన చేశారు. రెండో ఎస్సార్సీ గురించి నరేంద్ర గారు సంతకం పెట్టి చర్చించిన తరవాత ఎన్నికలకు ముందు డి.శ్రీనివాస్ గారి ఇంట్లోనే ప్రెస్ మీట్ నిర్వహించి చెప్పారు. మేం తెలంగాణకు కట్టుబడి ఉన్నాం, రెండో ఎస్సార్సీ దేశంలోని ఇతర రాష్ట్రాల ఏర్పాటుకోసం మాత్రమేనని చెప్పారు. మహారాష్ట్రలోని విదర్భతోబాటు ఇతర రాష్ట్రాల కోసం రెండో ఎస్సార్సీ అని, తెలంగాణ కోసం కాదని శ్రీ డి.శ్రీనివాస్, కె.సి.ఆర్ సంయుక్త సమావేశంలో చెప్పారు.

మ.1.20

తరువాత కూడా అనేక పరిణామాలు జరిగాయి. తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి కూడా మీరు ఎందుకు సెకండ్ ఎస్సార్సీ వేయలేదు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో కన్సల్టేషన్స్ ద్వారా తెలంగాణా ఇస్తామని ఎందుకు పెట్టారు? రాష్ట్రపతి ప్రసంగంలో consensus ద్వారా తెలంగాణా ఇస్తామని ఎందుకు పెట్టారు? అవన్నీ ఎందుకు జరిగాయి? నిజంగా రెండవ ఎస్సార్సీకే కాంగ్రెస్ కట్టుబడి ఉంటే తొమ్మిదేళ్లుగా ఎందుకు నిర్ణయం తీసుకోలేకపోయింది? వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కాబట్టి నేను చర్చలోకి పోకుండా చివరగా అప్పీల్ చేసేది ఒక్కటే. ముందు కేసులను విత్‌డ్రా చేయండి. ప్రభుత్వాన్ని, అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన అధికారుల మీద చర్యలు తీసుకోండి. హైదరాబాద్ నుంచి ఆదేశించిన ఆ వ్యక్తి ఎవరో మీరు ఈ సభ ద్వారా బయట పెట్టండి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు ఈ సమస్య పరిష్కారానికి సభలో తీర్మానానికి సభా నాయకుడిగా ముందుకు వచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: I rise for the cause of Minorities and against the atrocities which have been done in the case of Muslims. I never spoke about the budget

allocation which was there when the Telugu Desam Party was in power, and also when Congress Party is in power. My friend said this time the Congress has enhanced the Budget of Minorities. Sir, incomplete information or little knowledge is always dangerous. You have to have full knowledge when you speak. I would like to ask the Hon'ble Chief Minister what was the State's Budget when the Telugu Desam Party was in power. And what was the share of percentage for the Minorities allocated during the Telugu Desam Party regime. Now, what is the percentage of allocation for the Minorities ? At that time it was less than 1% and now also it is less than 1%. The State's budget is enhanced. That is why, I say that knowledge should be complete and information should be complete. Sir, if we have to see the percentage, it is 0.061% for Minorities from the total Budget and when Telugu Desam Party was in power it was 0.058%. Sir, what is the difference and how can you claim to be champions of Minorities? What is the State's budget then and what is the State's budget now? Let us see the percentage. They also say that Congress Party is a Secular Party. I have never questioned the Secular credentials of the Congress. I will and I have to continue to support the Secular credentials of Kiran Kumar Reddy's Government not the Congress. I have full personal capacity to question. My Learned Friend does not know the history of this Country. It is the 60 years of Independence; it is the Congress which is responsible for 50,000 communal riots occurred in this Country. In Maliyabad thousands of Muslims have died. Can they deny this? In Ahmedabad when Congress was in power Muslims were killed and in Ajmir Muslims were killed. Can they deny it? Can they deny that when Babri Masjid was demolished? The then Prime Minister was also from the Congress. If you want to give a reply to Akbaruddin Owaisi give a good reply and give a reply by treating Muslims as equal Citizens of this Country. Give equal opportunities to Muslims in this Country. I would like to say that if you want to give a stern answer to Akabruddin Owaisi please implement Sachar's Committee Report, Ranganath Mishra Committee Report and also implement Gopal Singh Committee's Report and Sri Krishna's Committee's Report which said that injustice has been caused to Muslims. Implement all these reports and shut the voices which come for the right of Muslims like Akabruddin Owaisi's.

اگر آپ اکبرالدین اویسی کو جواب دینا چاہتے ہیں تو مسلمانوں کے ساتھ انصاف کیجئے، ناانصافی کو بند کیجئے، سچر کمیٹی کی رپورٹ کو implement کیجئے، گوپال سنگھ کمیشن کی رپورٹ کو implement کیجئے اور رنگناتھ مشرا کمیشن کی رپورٹ کو implement کیجئے۔ آپ کے نائب صدر، راہول گاندھی صاحب نے یوپی انتخابات سے پہلے مسلمانوں کے ووٹوں کے لئے کہا تھا کہ وہ مسلمانوں کو 15% تحفظات دیں گے۔ یوپی کے انتخابات ختم ہو گئے اور مسلمانوں کو بھول گئے، مسلمانوں کو تعلیم میں تحفظات دیجئے، ان کو موقع دیجئے، خود بہ خود ناانصافی ختم ہو جائے گی، آپ صرف زبانی جمع خرچ نہ کیجئے، صرف باتیں کرنے سے کچھ ہونے والا نہیں ہے۔ میں آج بھی کہتا ہوں کہ اگر آج ٹی آر ایس کے لوگ احتجاج کر رہے ہیں اور اگر وہ لوگ علحدہ تلنگانہ کا مطالبہ کر رہے ہیں، اور ریاست میں جتنی بھی گڑبڑ ہو رہی ہے، اس کے ذمہ دار کون ہیں؟ اس کی ذمہ دار صرف کانگریس ہے۔ آج کانگریس میں فیصلہ لینے کی طاقت نہیں رہی۔ اس وجہ سے اگر آپ مسئلہ تلنگانہ کے حل کرنے کے سلسلہ میں سنجیدہ ہیں تو چلئے۔۔۔

I request the major opposition party and all other Political Parties to speak about Telangana issue. We request the Government of India to please take a decision on Telangana issue. Say that you are giving Telangana or not. We all will come together and we will move a Resolution. At-least say that we are not giving it or we are giving it. As very rightly said by Sri Harish Rao sahib, when they withdrew the support, the

Congress acted upon. Who spared? Lalu was spared? Mulayam Singh was spared or Mayavathi was spared or Karunanidhi was spared? Here, the other day because the TRS has brought the "No Confidence Motion" they are facing the jail today. As long as Jagan Mohan Reddy was there in the Congress, he was very nice and when he left the Congress Party, CBI cases have been filed against him. MIM withdrew the support and cases on Akbaruddin have been filed.

آپ ان کیسوں کے ذریعہ کسی کی آواز کو دبا نہیں سکتے، اور کسی کی آواز کو ختم نہیں کر سکتے، اور ان کیسوں سے کوئی ڈرنے اور گھبرانے والے نہیں ہیں۔ میرے learned friend مستان ولی صاحب کہہ رہے تھے کہ میرے معاملہ کے سلسلہ میں گورنمنٹ کا کوئی لینا دینا نہیں تھا۔ آپ کو نہیں معلوم، میرے پاس documents ہیں کہ ممبئی کے وہ کون سے آدمی تھے۔۔۔

One IT Company was hired and given money to have propagation against Akbaruddin Owaisi. If the people are very happy seeing and if they are rejoicing thinking that this Government arrested Owaisi's Brothers, fine. But, Owaisi Brothers are not scared of arrest. Let me come on record and say that in the next two years two very influential, two very strong and two Reddy Brothers would also come behind corruption. This State and the people will witness that. I do not want to name those Reddy Brothers but people understand who those Reddy Brothers are.

اگر آپ سمجھ رہے ہیں کہ آپ ہم پر sedition کے charges لگائیں گے تو ہم ڈر جائیں گے، ہم ان سے ڈرنے والے نہیں ہیں۔ صاحب! میرے learned friend نے وقار آباد کے بارے میں کہا لیکن انت پور کے بارے میں کچھ نہیں کہا۔ میں ان محترم ایم ایل اے صاحب سے کہنا چاہتا ہوں کہ انت پور کی اس بچی میں میں اپنی بچی کا چہرہ دیکھتا ہوں، اس بچی کے چہرے میں مجھے اپنی ماں کا چہرہ نظر آتا ہے، اس بچی میں مجھے اپنی بہن نظر آتی ہے۔۔۔

మ.1.30

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారూ... Akbaruddin garu... Please resume your seat.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: డిప్యూటీ స్పీకర్ సార్....

MR.AKBARUDDIN OWAISI: Sir.....Sir....

MR.DEPUTY SPEAKER: Leader of the House is trying to say some thing. Please resume your seat Akbaruddin garu.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: డిప్యూటీ స్పీకర్ సార్, ప్రభుత్వంలో వున్నప్పుడు.. ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వమున్నప్పుడు అది సెక్యులర్‌గా లేదని చెప్పే భావన గానీ, ప్రత్యేకంగా నా గురించి మాట్లాడేటప్పుడు కాని కొంచెం ఆలోచించాలి. నా కాన్‌స్టిట్యూయెన్సీలో 30 నుండి 40,000 మంది ముస్లింలు వున్నారు. నేను ఎన్నికల్లో పోటీ చేస్తున్నది 12 వ సారో, 13 వ సారో. రాష్ట్రమే కాదు, దేశమంతా కూడా ఆయన ఏం మాట్లాడారన్నది చూశారు. ఎక్కడా కూడా ఆయన మాట్లాడిన దాంతో ప్రభుత్వానికి సంబంధం లేదు. ఇక్కడే

కాదు. ఆయన మాట్లాడిన దానికి కేసు రిజిస్టర్ చేసిన విషయంలో గాని, కాంగ్రెస్ పార్టీకి దూరంగా పోయినందుకు గాని ఎటువంటి సంబంధం లేదు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాజ్యాంగం ప్రకారం అన్ని మతాల వారిని, కులాల వారిని, ప్రాంతాల వారిని కలిసికట్టుగా వుండేలా చూడాల్సిన బాధ్యత మాపై వుంది. ఆ క్రమంలో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నాపైన కొన్ని కర్తవ్యాలు వుంటాయి. నేను వాటిని చేస్తానే తప్ప, ఎవరిపైనైనా ద్వేషం గాని, కక్ష గాని పెట్టుకుని జైలుకు పంపించాలన్న ఉద్దేశం మాత్రం నాకు లేదు. ఈ ప్రభుత్వానికి కూడా లేదు. ఆయన అరెస్టుతో మాకు సంబంధం లేదు. ఆయన మాట్లాడింది దేశ మంతా చూసింది, నేషనల్ మీడియా కూడా చూసింది. ఆ అంశం ప్రస్తుతం కోర్టులో వుంది కాబట్టి సబ్-జ్యుడిస్. కోర్టులో జరిగేది కోర్టులో జరుగుతుంది. అనంతపురంలో గాని, రంగారెడ్డి జిల్లాలో గాని ఎక్కడైనా కూడా కులం, మతం, లింగ బేధంతోగాని ఈ ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఒకవైపు మాత్రమే చూడదు. న్యాయాన్ని బట్టి, ధర్మాన్ని బట్టి, రాజ్యాంగాన్ని బట్టి, చట్టాన్ని బట్టి ప్రవర్తిస్తుందే తప్ప, ఏ ఒక్క ప్రక్కో విపక్షతో ఈ ప్రభుత్వం ప్రవర్తించదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆయనకు వ్యక్తిగత భావాలుంటే ఉండొచ్చు. ఆయన మా పార్టీతో బాగున్నప్పుడు ఒకే విధంగా చూశాను. మా పార్టీ నుండి దూరమైనప్పుడూ అదే విధంగా చూశాను. ఈ రోజు కూడా అదే విధంగా చూస్తున్నాను. ఆయన అన్నా, వారి అన్న గారన్నా నేను చాలా గౌరవిస్తాను. అక్కడ (సంగారెడ్డిలో) అరెస్ట్ జరిగిన అంశంలో ఈ ప్రభుత్వం ఎక్కడా కూడా ఇంటర్‌ఫియర్ కాలేదు. మీరు తెలుసుకోవాల్సిన అంశమేమంటే - మీరు మాట్లాడిన అంశాలు టీవీల్లో గాని, నేషనల్ మీడియాలో గాని ఏమొచ్చాయనేది ఒక్కసారి చూసుకోండి. ఆ విధంగా చూసుకుని వాటిల్లో ఎక్కడైనా ప్రభుత్వ జోక్యముందా, లేకపోతే పోలీసులు పెట్టిన కేసులెక్కడైనా వుంటే అవి కోర్టు పరిధిలో వుంటే, కోర్టులోనే తేలుతుంది. దయచేసి, మీ భావాలు వేరే వాళ్లపైన రుద్దే ప్రయత్నం చేయవద్దండీ.

అధ్యక్షా, ఈ సభ ద్వారా నేను అందరికీ ఒక హామీ ఇవ్వదలుచుకున్నాను. రాగద్వేషాలకు గాని, కక్షకు గాని ఈ ప్రభుత్వం పాల్పడేలా ఎప్పుడూ వుండదని, రాజ్యాంగం ప్రకారం, చట్ట ప్రకారం ఈ ప్రభుత్వం పనిచేస్తుందే తప్ప ఎవరికీ భయపడి కూడా పని చేయదని మనవి చేస్తున్నాను. ఎవరైనా చట్టాన్ని వారి చేతిలోకి తీసుకుంటుంటే మాత్రం మా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందే తప్ప, ఎక్కడా కూడా ప్రభుత్వం ఏకపక్షంగా ఉండే ప్రశ్నే లేదు. అది మీ ద్వారా ప్రజలకి తెలియజేయాల్సిన అవసరముంది. నాపైన వారికి ఎటువంటి అభిప్రాయమైనా వుండనివ్వండి. అది వేరే విషయం. అలాగని మైనారిటీల పైన గాని, వారి పార్టీ పైన గాని నాకు ఎలాంటి చెడు అభిప్రాయం లేదు. ఈ రోజు కూడా వారి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు నా దగ్గరకు వచ్చారు. వీలుంటే నేను వారికి సహాయం చేస్తాను. లేకపోతే అది వేరే విషయం. కానీ, నేను కక్ష గట్టి ఆ విధంగా చేశానంటే మాత్రం .... I am sorry my friend, I am not like that.

SRI.D. NARENDRA KUMAR: Speaker Sir.....

MR.DEPUTY SPEAKER: Let him complete.....Akbaruddin Owaisi garu...

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker garu on your instructions I relented and you have given the mike to Hon'ble Chief Minister sahib. He spoke and again you have given an opportunity to conclude as to what I was saying. The Hon'ble Member when he was speaking he never spoke about the Muslim girl who was molested by the principal. So far as I know I would like to say that action should be taken against the Principal. If any innocent Muslims have agitated against that molestation which had happened they should not be arrested and that is very important.

(INTERRUPTIONS FROM CONGRES PARTY)

MR.DEPUTY SJPEAKER: The House is concerned about the girl.

SRI AKBARUDDIN OWAISI: Sir, I do not want to deviate from the real subject. As far as my matter is concerned the matter is sub judice and the Court will decide what was right and what was wrong and what was said and what was not said. It would be decided by the Court. The Hon'ble Chief Minster had said that it had come in the National Media and in the Social Media. What I am saying is that Hon'ble Chief Minster knows very well what I mean by this, which are the forces behind getting this issue in the Social Media and the National Media. How much amount was given and which Company was hired for that - everybody knows about this. Let me come once again on record that it is a known fact that only after the withdrawal of the support, the Congress Government which is led by Kiran Kumar Reddy Saheb is taking a revengeful action against MIM. Leave about my case,. I am not saying about it. In Ranga Reddy's case 12 years old case was revived in respect of Asaddudin Owaisi. Is this not a political vengeance? If you don't want to accept it don't accept it and the people know that. MIM, after all these happenings had emerged more stronger and Akbaruddin Owaisi has also become more famous for this.

I would like to say that our main subject is now for Telangana. Let us move to Resolution demanding the Government of India to to take a decision on Telangana. What is wrong in that? We are not saying to take a decision in favour of Telangana. When I say that political vengeance is there in this Government whether it is Akbaruddin Owaisi or Etala Rajender the same thing is happening. When all the MLAs from TRS were arrested and released then why our MLAs were not released?. Now also I say that we have to bring in confidence among the people of Telangana. Not only they should be released, but I would also come on record and say that the cases booked on them should be withdrawn.

మ.1.40

That is the confidence you have to build among the people. The 50 muslim youth who were arrested should be released. The elderly people who were arrested should also be released. In Ananthapur case, action should be taken against the police officials who did not act in the molestation case for the last two years. Justice should be done. We know that where we stand and where you stand. 2014 will give a clear message. I am sure the situation will be different. The people who are in power, will no longer enjoy the power. The Muslim minority people are not happy with you and they are not with you and the Muslims are waiting for an opportunity to teach a fitting lesson to the Congress Government.

انشاءاللہ یہ کانگریس کی حکومت، کرن کمار ریڈی کی حکومت شکست کھائے گی، ختم ہوگی، اور ایک سیکولر حکومت آئے گی جو مسلمانوں کو ان کا حق دے گی، اور مجلس بھی اس حکومت کا برابر ساتھ دے گی اور ان کو طاقت بخشے گی تا کہ مسلمانوں کے ساتھ انصاف ہو۔ شکریہ۔

MR.DEPUTY SPEAKER: Madhusudan Guptha garu....

SRI. D. NARENDRA KUMAR: Dy. Speaker Sir.....

MR.DEPUTY SPEAKER: Please resume your seat. Madhusudan Guptha garu....

శ్రీ కె. మధుసూదన్ (గుంతకల్)ః థాంక్యూ సార్. ఈ రోజు సడక్ బంద్ మీద, అక్కడ జరిగిన పరిణామాల మీద హౌస్‌లో చర్చిస్తున్నాము. ముఖ్యంగా నా కాన్‌స్టిట్యూయెన్సీలో బీబీ అనే ఒక మహిళ సడక్ బంద్‌లో భాగంగా అక్కడ జరిగిన ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయి, చివరికి ఆపోలో హాస్పిటల్‌లో చేర్పించిన గంటలోపే మరణించింది. ఒక రెండు గంటల ముందు మీరు తీసుకురాగలిగితే ఆ మహిళ బ్రతికేదని డాక్టర్లు అన్నారు. అలా జరిగుంటే ఆమె పిల్లలకు తల్లిని ఇవ్వగలిగేవాళ్లం. ఆ కుటుంబానికి ఒక స్త్రీ మూర్తి వుండేది. కానీ, ఈ సడక్ బంద్ జరిగినందువల్ల మా కాన్‌స్టిట్యూయెన్సీలో బీబీ అనే మహిళ చనిపోవడం నిజంగా చాలా బాధాకరం. ఈ రోజు మనందర్ని ప్రజలు ఎన్నుకుని ఇక్కడికి పంపించింది మొదటగా చట్ట ప్రకారం మనం నడుచుకోవాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ సడక్ బంద్ విషయంలో సుప్రీంకోర్టు నిర్దిష్టమైన ఆదేశాలిచ్చినా గానీ, ఎక్కడైనా, ఏ ఒక్కరైనా గాని హైవేని బ్లాక్ చేయకూడదని ఆదేశించినా ఈ రోజు వాటిని బ్లాక్ చేసి కొంత మంది ప్రాణాలకు, చదువుకునే పిల్లలు ఎగ్జామ్స్ రాసుకునేందుకు ఆటంకం కలిగిస్తూ, వారి జీవితాలకు అన్యాయం జరిగే విధంగా ఈ సడక్ బంద్ జరిగింది. ఈ రోజు కొంతమంది అనుకుంటున్నారు. ప్రజలందరూ మనతోనే వున్నారని, మేమే ఆ ప్రజలు అని చెప్పుకుంటున్న టీఆర్ఎస్ పార్టీ మీద గాని, సడక్ బంద్‌కు పిలుపునిచ్చిన వారి మీద గాని, ఎమ్మెల్యేలు ఎవరైనా వుంటే వారిని కూడా తీసుకువెళ్లి జైల్లో పెట్టాలని సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అది ఒక ఎమ్మెల్యే కావొచ్చు, ఒక పార్టీ అధ్యక్షుడు కావొచ్చు. ఎవరైనా గానీ, చట్టానికి అతీతులు కారనే విషయాన్ని సభాముఖంగా తెలియపరుస్తున్నాను. ఈ సందర్భంలో మా ప్రాంతంలోని, ముఖ్యంగా మా కాన్‌స్టిట్యూయెన్సీలోని మహిళకు జరిగిన అన్యాయంపట్ల మీరేం సమాధానం చెబుతారని అడుగుతున్నాను. ఈ రోజు ఆ ప్రాణాన్ని మీరు తీసుకురాగలుగుతారా? అని అడుగుతున్నాను. ఈ రోజు కేవలం జైల్లో ఉన్నందుకే మీరు ఇంత బాధపడిపోతుంటే, ఒక ప్రాణం పోగొట్టుకున్న మాకు ఏ రకంగా వుండాలనేది ఆలోచించమని వారిని కోరుతున్నాను. అందుచేత, అధ్యక్షా, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి.

సుప్రీంకోర్టు హైవేస్‌ని నిర్భంధించకూడదని స్పష్టంగా ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం కూడా చెప్పింది. అయినప్పటికీ రాజకీయంగా ఒక అనిశ్చితి క్రియేట్ చేయడానికి గాని, లేదూ రాజకీయంగా లబ్ధి పొందడానికి గాని ఈ రోజు ప్రజల్ని అనేక రకాలుగా ఇబ్బందిపెడుతున్నారు. అధ్యక్షా, ఈ సభలో ఈ రోజున మనం మాట్లాడుకుంటున్నది సడక్ బంద్ గురించి. ఒకరిద్దరు ఎమ్మెల్యేలను ఈ రోజు జైల్లో పెట్టారని మాట్లాడుతున్నారు. ఆ ముసుగు క్రింద శ్రీలంకలో జరిగిన దాన్ని, ఎక్కడో సీబీఐ తన పని తాను చేసుకుంటూ పోతుంటే దాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఈ రోజు కేసులు పెడితే దాన్ని ప్రస్తావిస్తారు. అంటే ఏమిటి అధ్యక్షా? ప్రజలను పావులుగా వాడుకుని, వారిలో ఉన్న భావాన్ని వాడుకుని, ఈ రోజు సొంత లబ్ధి కొరకే ఇవన్నీ చేస్తున్నారు. అధ్యక్షా, ఈ రోజు ఆ మహిళ చనిపోవడానికి కారకులైన వారి మీద ఖచ్చితంగా ఎంక్వైరీ వేయాలి. బంద్‌కు పిలుపునిచ్చిన వారందరి మీద కూడా కేసులు నమోదు చేసి, జవాబుదారులుగా చేయాలి. ఇంకా ఎవర్నైనా వదిలిపెట్టి వుంటే వారి మీద కూడా కేసులు పెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. థాంక్యూ అధ్యక్షా.

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ (నిజామాబాద్-అర్బన్)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మధుసూదన్ గారు మాట్లాడారు. అసలు ఈ సడక్ బంద్ కార్యక్రమం ఎందుకు వచ్చింది? రెండుసార్లు 2004, 2009 ఎన్నికల్లో తెలంగాణా ఇస్తామని, ఆంధ్ర రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా విభజిస్తామని చెప్పారు. ఆ విధంగా చెప్పి మోసం చేయడం వల్ల వెయ్యి మంది యువతీ యువకులు ఈ రోజు ప్రాణం తీసుకున్నారు. ఈ వెయ్యి మంది యువతీ యువకుల ప్రాణాలకు ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ మోసానికి బాధ్యులైన ఈ ప్రభుత్వం, అలాగే మ్యానిఫెస్టోలో తెలంగాణా ఇస్తామని చెప్పి కూడా వ్యతిరేకంగా నడుచుకుంటున్నటువంటి ప్రతి ఒక్కరి మీదా తెలంగాణా కోరుతూ ఆత్మబలిదానం చేసుకున్న కేసులన్నీ కూడా హత్యాకేసులుగా నమోదు చేయాలి.

ప్రజాస్వామ్యబద్ధంగా సడక్ బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్న వారిపై నమోదు చేసిన అక్రమ కేసులన్నీ బేషరతుగా ప్రభుత్వం ఎత్తివేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః హోం మినిస్టర్ గారూ....

శ్రీ కె.తారక రామారావుః అధ్యక్షా... మైకివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః హోం మినిస్టర్ గారు మీరడిగిన చాలా ప్రశ్నలకు రిప్లై చెప్పవలసి వుంది. దయచేసి వినండి. ఇప్పటి వరకు క్లారిఫికేషన్స్ మీద మీరు అనేక ప్రశ్నలు అడిగారు. దయచేసి వారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీమతి పి. సబితాః అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఆందోళనలు, నిరసనలు నిర్వహించడం సర్వసాధారణం. ఇది ఎవ్వరం కూడా విబేధించడం లేదు. ఇతరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లనంత వరకు నిరసనలు, ఆందోళనలు ఎవరు నిర్వహించినా, ఏ అంశం మీద నిర్వహించినా ప్రభుత్వం కూడా తన వంతు సహకారాన్ని అందిస్తుంది. తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా వివిధ రాజకీయ పక్షాలు, జాయింట్ యాక్షన్ కమిటీలు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించాయి. పలు సందర్భాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వం అనుమతులు నిరాకరించినా, న్యాయస్థానాలు అనుమతులు మంజూరు చేసిన సందర్భాలున్నాయి. ఇటువంటి సందర్భంలోనూ మా ప్రభుత్వం సహకరించిందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా, మిలియన్ మార్చ్ సందర్భంగా జెఏసీ వాళ్లు సమరదీక్ష కార్యక్రమాన్ని ప్రకటించిన సందర్భంలో, హైదరాబాదులో ఆందోళన నిర్వహించాలని కోరడంతో ఆనాడు తెలంగాణా మంత్రులందరూ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి, తెలంగాణా ప్రజల ఆకాంక్షను తెలియజెప్పే ప్రయత్నంలో అనుమతినివ్వమని రిక్వెస్ట్ చేసినప్పుడు ముఖ్యమంత్రి గారు అనుమతిచ్చిన విషయాన్ని మనమందరం ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే, తెలంగాణా ప్రాంత ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నానికి ప్రభుత్వం ఎప్పుడూ వ్యతిరేకం కాదు. కానీ, ఉద్యమం ముసుగులో కొంతమంది అరాచక శక్తులు చొరబడి విధ్వంసం సృష్టించిన విషయాన్ని మనం ఈ సందర్భంలో గుర్తు చేసుకోవాలి. ఎందుకంటే ఉదాహరణకు ట్యాంక్‌బండ్ పైన ఎలాంటి విధ్వంసం జరిగిందనే విషయాన్ని మనం ఒకసారి గుర్తు చేసుకుంటే, ఉద్యమం ముసుగులో ఇలాంటి శక్తులు చొరబడితే శాంతిభద్రతలకు ఎంత విఘాతం కలుగుతుందనేదే ప్రభుత్వ ఆలోచన తప్ప, మరొక ఆలోచన లేదు. ముఖ్యంగా సడక్ బంద్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పినప్పుడు, ఆ కార్యక్రమాన్ని చేపట్టడానికి అనుమతి కూడా ఇవ్వాలనుకున్నప్పుడు, దాని వెనుక కోర్టు ఇచ్చిన తీర్పులు కూడా దృష్టిలో పెట్టుకున్నాం. కేరళ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల్లో పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే ఏ బంద్‌లకు కూడా ప్రభుత్వం అనుమతులివ్వకూడదని ఆదేశాలివ్వడం జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని, బంద్ కార్యక్రమాన్ని చేపట్టకూడదని చాలావరకు పిలుపు నిచ్చిన వాళ్లకి కూడా నచ్చ చెప్పడం జరిగింది. చుట్టుప్రక్కల గ్రామాల వాళ్లకు కూడా దీని గురించి వివరించడం జరిగింది. అయినా కూడా ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నప్పుడు, బిజెపి సభ్యులు చెబుతున్నట్లు ముందస్తు చర్యల్లో భాగంగా వివిధ పార్టీలకు సంబంధించిన కొంతమందిని అదుపులోకి తీసుకోవడం వాస్తవం. మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు కూడా హాజరుపరచడం జరిగింది.

మ.1.50

అంతేకాకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 21వ తారీకున కూడా కొంత మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అయితే సడక్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు దాదాపు 1400 పైచిలుకు మందిని అరెస్ట్ చేయడం జరిగింది. తర్వాత వాళ్లందరినీ విడుదల చేయడం కూడా జరిగింది. కానీ జెడ్చర్ల రహదారి పైన ఒక ఆర్‌టీసీ బస్ ధ్వంసం కావడం, అలంపూర్ చౌరస్తా వద్ద ఒక బస్సు ధ్వసం కావడం, అలాగే అలంపూర్ చౌరస్తా వద్ద పోలీసులు అద్దెకు తీసుకుకున్న డీసీఎం ధ్వంసం కావడం వంటి కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి.

నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘించి రోడ్డు పై బైటాయించడమే కాకుండా ఆర్‌టీసీ బస్‌లను ధ్వంసం చేయడం, ప్రయాణీకులకు అసౌకర్యాన్ని కల్పించినందుకు, ఆర్‌టీసీ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోదండరామ్ గారి పైన, శ్రీనివాస్‌గౌడ్ గారి పైన, జూపల్లి క్రిష్ణరావు గారి పైన, ఈటెల రాజేందర్ గారి పైన, కావేటి సమ్మయ్య గారితో పాటు మరి కొంత మంది పైన కేసును నమోదు చేయడం జరిగింది. అంటే నాన్ బెయిలబుల్ కేసు కావడం వలన జుడీషియల్ కష్టడీకి ముందు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం, రిమాండ్‌కు పంపడం కూడా జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అయితే ఒకసారి ఒదిలిపెట్టిన తర్వాత మరలా రెండవసారి పోలీసులు అడ్డు వచ్చి మమ్మల్ని అంటే రాజేందర్ గారిని తీసుకువెళ్లారని గౌరవ శాసనసభ్యులు హరీష్‌రావు గారు ప్రస్తావించారు. వారు చెప్పిన విధంగా అడ్డు వచ్చి తీసుకు వెళ్లలేదు.

ఒక కేసులో మాత్రం బెయిలబుల్ సెక్షన్ ఉన్నది. దాంట్లో బెయిల్ ఇవ్వడం జరిగింది. అయితే వారు బెయిల్ తీసుకొని వెళుతున్నప్పుడు వారికి ఎస్కార్ట్‌ని కూడా ఇవ్వడం జరిగింది. ఒక కేసులో అందరినీ పదిలేస్తున్నప్పుడు, కేవలం గౌరవ సభ్యులు రాజేందర్ గారో, జూపల్లి కృష్ణరావు గారో కాదు, దాదాపు ఇరవై మంది శాసనసభ్యులు, ఆరు మంది శాసన పరిషత్ సభ్యులు ఉన్నారు. పై నుండి ఎవరికీ ఎటువంటి డైరెక్షన్ ఇవ్వలేదు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది కలగనంతవరకు ఎవరి పరిధిలో వారిని ప్రవర్తించమని చెప్పాము. రాజేందర్ గారు సడక్ బంద్ నిర్వహించిన దగ్గర ఒక చట్టమని, హరీష్‌రావు గారు ధర్నా చేసిన దగ్గర మరొక చట్టమని ఎక్కడా నమోదు చేయలేదు.

దానిలో నాన్-బెయిలబుల్ సెక్షన్ ఉన్నప్పుడు అక్కడ బెయిల్ ఇవ్వడం జరిగింది. వారు హైదరాబాద్‌కు వస్తున్నప్పుడు ఎస్కార్ట్‌ని కూడా ఇచ్చాము. రాజేందర్ గారికి, కోదండరామ్ గారికి ఎస్కార్ట్‌నిచ్చి దాదాపు మహబూబ్‌నగర్ వరకైనా పంపించాలని ఎస్కార్ట్‌ని కూడా ఇవ్వడం జరిగింది. అలా వస్తున్న సందర్భంలో జిల్లా ఎస్పీ గారు అక్కడ జరిగిన ఇన్సిడెంట్స్ గురించి రెవ్యూ చేసుకొంటున్న సందర్భంలో, అక్కడ జరిగిన పబ్లిక్ ప్రాపర్టీకి సంబంధించిన డామేజ్ గురించి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తర్వాత, అక్కడ పార్టిసిపేట్ చేసిన రాజేందర్ గారిని, కోదండరామ్ గారిని, జూపల్లి క్రిష్ణారావు గారితో పాటు మరి కొందరు అక్కడ ఉన్న వారి పైన ఈ కేసు రిజిస్టర్ చేయాలని లీగల్ ఒపీనియన్‌తో నిర్ణయాన్ని తీసుకోవడం వలన మరలా వెనక్కు తీసుకొచ్చి, ఈ కేసు ద్వారా కోర్టుకు పంపించడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక కోదండరామ్ గారిని కూడా అరెస్ట్ చేసిన స్టేషన్‌లోనే కాకుండా శాంతినగర్ అనే ప్రాంతానికి వచ్చినప్పుడు, కూడా ఈ కేసులో ఉన్నట్లు నిర్ధారించుకొని వారిని కూడా తీసుకువెళ్లడం జరిగిందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇంకా దాదాపు ఇరవై మంది శాసన సభ్యులు, ఆరు మంది శాసన మండలి సభ్యులు, 1400 మంది ఆందోళన కారులు వీళ్లందరినీ అదుపులోకి తీసుకొని సాయంత్రం వరకు మరలా వదిలిపెట్టడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా గౌరవ సభకు తెలియజేయాల్సింది మరొకటి ఉంది. కేవలం

చట్టరిత్యా అవసరమైన సందర్భంలో మాత్రమే చర్యలు తీసుకోవడం జరిగింది. కక్ష పూరితంగా గానీ లేకపోతే ఈ వాదనకు వ్యతిరేకంగా గానీ యాక్షన్ తేసుకోలేదని తమరి ద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

ఇదే కాకుండా గౌరవ ఎంఐఎం సభ్యులు మెన్షన్ చేసిన అంశాల్లో ముఖ్యంగా అనంతపురంలో జరిగిన సంఘటన గురించి చెబుతున్నారు. అది 2011వ సంవత్సరంలో జరిగిన సంఘటన. ఈ సంఘటన గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతున్నప్పుడు గుర్తుకు వచ్చింది. టీవీలో కూడా ఆ సంఘటన గురించి టెలికాస్ట్ చేశారు. అది ఒక స్కూల్‌లో జరిగిన సంఘటన. స్కూల్‌లో గొడవ జరుగుతున్నప్పుడు ఎవరైతే ఆ అమ్మాయిని అవమానపరిచారో, ఆ హెడ్ మాస్టర్ లేక టీచర్స్‌లో కొంత మంది అవమానపరిచారని ఎంఐఎంకి సంబంధించిన మద్ధతుదారులు లేక కొంత మంది ముస్లీంలు అక్కడకు వెళ్లి హెడ్ మాస్టర్ మీద టీచర్ల మీద గొడవ చేసినప్పుడు, వారిచ్చిన కంప్లెయింట్‌ను వీరిచ్చిన కంప్లెయింట్‌ను రెండింటినీ రిజిష్టర్ చేయడం జరిగింది.

ఆరోజు ఎంఐఎం వారిచ్చిన కంప్లెయింట్‌లో కూడా నలుగురి పేర్లను ఇచ్చారు. హెడ్ మాస్టర్ పేరు, ముగ్గురు టీచర్ల పేర్లను ఇచ్చారు. ఈ నలుగురిలో ఇద్దరు ముస్లిమ్‌లు ఉన్నారు. అందులో నయీద్ అనే ఒక మహిళ, యాసిన్ అనే ఒక ముస్లిమ్ టీచర్. వీళ్లిద్దరు, మరొక టీచర్, హెడ్ మాస్టర్ మీద, ఆ అమ్మాయిని అవమానించారని కంప్లెయింట్ ఇవ్వడం జరిగింది. ఆ కంప్లెయింట్‌ని రిజిష్టర్ చేశాము. కానీ వాళ్లు యాంటిసిపేటరీ బెయిల్‌ని తెచ్చుకోవడం జరిగింది. అయితే 50 మంది ముస్లిమ్ యువకుల మీద కేసు నమోదు చేశారని గౌరవ సభ్యులు ఏదైతే చెబుతున్నారో, 4 + 46 others అని పెట్టారు. కానీ నిజంగా అక్కడ ఇన్వెస్టిగేషన్ చేసిన తర్వాత నలుగురికే ఆ గొడవతో సంబంధం ఉందని ఆ నలుగురి పేర్లను మాత్రమే నమోదు చేయడం జరిగింది. మిగిలిన వారికి ఈ సంఘటనతో సంబంధం లేదని భావించడం జరిగింది.

ఇక రంగారెడ్డి జిల్లాలో రాత్రి జరిగిన సంఘటన గురించి చెప్పాను. అది ఈ రోజు వచ్చిన మసీదు, ఈ రోజు వచ్చిన మందిర్ కాదు. చాలా రోజుల నుండి ఆ గ్రామంలో మసీద్ – మందిర్ ప్రక్కప్రక్కనే ఉన్నాయి. చిన్న చిన్న సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతున్నప్పటికీ మతసామరస్యం దెబ్బతినకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నాం. ఎందుకంటే రాత్రి జరిగిన సంఘటన చాలా చిన్నది. అయితే గౌరవ సభ్యులు ఏదైతే చెబుతున్నారో, తప్పకుండా అక్కడున్న పోలీసులు లేదా అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు ఇన్వాల్వ్ అయ్యి ఇక ముందు ఎప్పుడైనా ఆ విధంగా మసీద్‌లో గానీ మందిర్‌లో గానీ ఇబ్బంది లేకుండా ఉండే విధంగా స్థానికంగా ఉన్న శాంతి కమిటీలు గానీ వాళ్లందరూ ఇన్వాల్వ్ అయ్యి ఇటువంటి సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం ఉంది.

అయితే ఏదైతే అరవై డెబ్భై సంవత్సరాల వయస్సు ఉన్న వారిని అరెస్ట్ చేశారని చెబుతున్నారో, ఎస్పీని వ్యక్తిగతంగా ఇన్వెస్టిగేషట్ చేయమన్నాం. ఈ కేసులో వ్యక్తిగతంగా విజిట్ చేయమన్నాం. రాత్రి రంగారెడ్డిలో జరిగిన సంఘటనకు సంబంధించి రెండు కేసులను బుక్ చేశాము. హిందూ ముస్లిమ్ అన్నట్లు కాకుండా సంఘటనకు బాధ్యులైన ఇద్దరి మీద కేసులను రిజిష్టర్ చేశాము. కాబట్టి దాంట్లో ఎవరైతే బాధ్యులవుతారో వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇందులో 24 మంది హిందువులను 40 మంది ముస్లీంలను అరెస్ట్ చేశారు. అయితే ఈ సంఘటనలో ఎవరైతే పాల్గొన్నారో వారి మీద యాక్షన్ తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఏదిఏమైనా ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని అందరికీ మనవి చేస్తూ, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మెన్షన్ చేసిన అరెస్ట్ విషయంలో ప్రభుత్వానికి సంబంధం లేదని గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వివరణనివ్వడం జరిగింది.

ఎందుకంటే పిల్‌ని కొంత మంది కోర్టులో ఫైల్ చేయడం, కోర్టు ఇచ్చిన డైరెక్షన్స్‌తో తీసుకుందనేది, రాష్ట్రమే కాదు దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలుసని తెలియజేస్తూ, ముఖ్యంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం విషయాన్ని కేంద్రం కూడా సీరియస్ పరిశీలిస్తుంది. ఈ విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని కేంద్రం తీసుకుంటుందని మేమంతా భావిస్తున్నాం. ప్రభుత్వం కూడా భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని అందరం ఆశిద్దాం. అప్పటి వరకు శాంతిభద్రతలకు పౌరుల హక్కులకు భంగం వాటిల్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మ.2.00

MR. DEPUTY SPEAKER: Now, Short Discussion on Power. Sri P. Keshav garu.

SRI P. KESHAV: Sir,

(At that juncture, the Hon'ble Members belonging to YSR C.P rushed towards the Podium and began raising slogans.)

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir, we want statement on Power. Without the papers we cannot participate in the discussion on Power.

MR. DEPUTY SPEAKER: Please go back to your seats. Please take your seats. Power is very important issue. Please co-operate. Please go back to your seats. Please resume your seats.

(Interruptions)

Please resume your seats. Please go back to your seats. I will give you mike.

(Interruptions)

The House is adjourned to meet again at 9.00 A.M on Monday, the 25th March, 2013.

(The House then adjourned at 2.04 P.M to meet again at 9.00 A.M on Monday, the 25th March, 2013.)